ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 15 ఏప్రిల్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 29 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## పథకాలపై ప్రజల్లోకి ప్రజాప్రతినిధులు

జూన్ 2 వరకు విస్తృతంగా కార్యక్రమాలు
నేడు దిశానిర్దేశం చేయనున్న రేవంత్



# భూ భారతి రైతుల చుట్టం



**భూ వివాదాలు లేని తెలంగాణే మా లక్ష్యం**

**గత సర్కార్ రెవెన్యూ సిబ్బందిని దొంగలుగా చూపింది**

**చట్టాల్ని చుట్టంగా మార్చి వేల ఎకరాలు కొల్లగొట్టారు**

**రైతులు అన్నం పెట్టి, గౌరవించేలా సమస్యల్ని తీర్చండి**

**రెవెన్యూ సిబ్బందికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు**

**నా జన్మ ధన్యమైంది: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రెవెన్యూ చట్టాలను మార్చారని, ధరణి పీడకలగా మారిందని, అందుకే, రైతుల సమస్యలు పరిష్కరించే చుట్టంలా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని, తర్వాత ప్రతి జిల్లాలోని ఒక మండలంలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని తెలిపారు. చివరకు, భూముల వివాదాలు లేని తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వివరించారు. తెలంగాణ రికార్డ్ ఆఫ్ రైట్స్- 2025 (భూ భారతి)' చట్టాన్ని సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. "తెలంగాణలో ధరణి పీడకలగా మారింది. తహసీల్దార్‌ను తగులపెట్టే స్థాయికి, ఇబ్రహీంపట్నంలో జంట హత్యలకు కారణమైంది. సిరిసిల్లలో ఒక మహిళ అధికారుల చుట్టూ తిరిగినా.. తహసీల్దార్ స్థాయిలో సమస్య పరిష్కారం కాకపోవడంతో తాళిబొట్టును కార్యాలయానికి వేలాడదీసి.. సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేసే దాకా వెళ్లింది. కానీ, భూ వివాదాలకు రెవెన్యూ సిబ్బంది

## ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ

**వర్గీకరణపై మాట్లాడిన పార్టీలన్నీ తీర్మానాలకే పరిమితం**

**ఇకపై ఇచ్చే అన్నినోటిఫికేషన్లకు ఎస్సీ రిజర్వేషన్ల వర్తింపు**

**మీడియాతో మంత్రులు ఉత్తమ్, దామోదర, పొన్నం**



**హైదరాబాద్, ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్):** సుప్రీం కోర్టు తీర్పు తర్వాత దేశంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సగర్వంగా ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ జీవోను విడుదల చేసి, మొదటి ప్రతిని సీఎం రేవంత్‌కు అందజేసిన అనంతరం.. మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి సోమవారం ఆయన సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. వర్గీకరణపై గతంలో అసెంబ్లీలో అన్ని పార్టీల నేతలూ మాట్లాడేవారని.. కానీ, ఆ పార్టీలన్నీ ఈ అంశంపై శాసనసభలో తీర్మానానికి మాత్రమే పరిమితమయ్యాయని ఉత్తమ్ గుర్తుచేశారు. తమ ప్రభుత్వం ఏర్పడగానే ఎస్సీ వర్గీకరణకు ప్రయత్నాలు మొదలుపెట్టామని.. సుప్రీం తీర్పు రాగానే ఆ ప్రక్రియను వేగవంతం చేసి, మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసుకుని,

# అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం

**విద్యార్థుల కోసం యంగ్ ఇండియా స్కూళ్లు**

**3.10 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ: భట్టి**

**మంచిర్యాలలో రూ.565 కోట్ల పనులకు శంకుస్థాపన**




**మంచిర్యాల, ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్):** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో రూ.565 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సోమవారం భట్టి ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఉచిత విద్యను అందించేందుకు రూ.220 కోట్లతో నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రారంభిస్తున్నామని తెలిపారు. గిరిజన కుటుంబాలు అటవీ భూములను సాగు చేసుకునేందుకు వీలుగా ఇందిరా గిరి జల వికాసం పేరుతో రూ.12,500 కోట్లతో పథకం ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

# రూ 1800 కోట్ల డ్రగ్స్ స్వాధీనం

**గుజరాత్ తీరంలో ఐసీజీ-ఏటీఎస్ బృందాల ఆపరేషన్**

**సముద్రంలో పడేసి పారిపోయిన స్మగ్లర్లు**



అహ్మదాబాద్, ఏప్రిల్ 14: గుజరాత్ సముద్ర తీరంలో మరోసారి పెద్ద ఎత్తున డగ్ర్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.1,800 కోట్లకు పైనే ఉంటుందని అంచనా వేశారు. అరేబియా సముద్రంలో ఈనెల 12-13 తేదీల మధ్య అర్ధరాత్రి భారత తీర రక్షక దళం(ఐసీజీ), గుజరాత్ తీవ్రవాద నిరోధక దళం సంయుక్త ఆపరేషన్ చేపట్టాయి. ఈ నేపథ్యంలోనే ఓ బోటు కదలికలు అనుమానాస్పదంగా కనిపించడంతో ఐసీజీ నౌక దాన్ని వెంబడించింది. దీంతో, ఆ బోటులోని స్మగ్లర్లు డ్రగ్స్ సంచులను సముద్రంలోనే పడేసి పారిపోయారు. అధికారులు ఆ సంచులను వెలికి తీసి చూడగా అందులో 300 కిలోల మెథంఫెటమిన్ డ్రగ్స్ ఉన్నట్లు తేలింది.



# కారు డోర్ లాక్

**ఊపిరాడక ఇద్దరు చిన్నారుల మృతి**



చేవెళ్ల : కారు డోర్ లాక్ కావడంతో ఊపిరాడక ఇద్దరు చిన్నారులు మృతిచెందిన విషాద ఘటన చేవెళ్ల మండలం దామరిగిద్ద గ్రామంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని పామేన గ్రామానికి చెందిన కావలి వెంకటేష్ %-% జ్యోతి దంపతుల కుమార్తె తన్మయి శ్రీ(5), షాబాద్ మండలం సీతారాం పూర్ గ్రామానికి చెందిన మహేందర్ %-% ఉమారాణి దంపతుల కుమార్తె అభినయ శ్రీ (4) తన మామయ్య తెలుగు రాంబాబు పెళ్లి (ఈనెల 30న) నిమిత్తం చేవెళ్ల మండలం దామరిగిద్ద గ్రామానికి వచ్చారు.

# అకాల.. కలవరం

**అనూహ్యంగా మారిపోతున్న వాతావరణం**



**హైదరాబాద్, ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్):** చైత్రమాసం ప్రారంభానికి ముందు నుంచే మాడుపగిలే ఎండలు కాస్తున్నాయి. ఇదే సమయంలో నిమిషాల వ్యవధిలో కారుమబ్బులు కమ్ముకుని ఈదురుగాలులు, మెరుపులు, ఉరుములు పిడుగులతో ఒక్కసారిగా వాతావరణం మారిపోతోంది. ఆరుబయట ప్రధానంగా పొలాల్లో పనిచేసే కూలీలు, రైతులు, పశువులు, కాపరులు పిడుగులకు మృత్యువాత పడుతున్నారు. అనూహ్యంగా మారిపోతున్న వాతావరణతో పంట నష్టంతో పాటు ప్రాణ నష్టం వాటిల్లుతోంది. దీంతో రైతుల్లో ఆందోళన నెలకొంటోంది. అసాధారణ వాతావరణ మార్పులపై అందుబాటులోకి వచ్చిన 'నౌకాస్టు' విధానంలో హెచ్చరికలు జారీచేస్తున్నా ఉపశమనం లభించడం లేదు. సాధారణంగా మే నెలలో ఎండ తీవ్రతకు వాతావరణ అనిశ్చితి నెలకొని ఈదురుగాలులు వీస్తుంటాయి. పిడుగులుతో వడగళ్ల వానలు కురుస్తుంటాయి. అటువంటిది గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో మార్చి,

# భూ భారతి రైతుల చుట్టం

మూలమంటూ వారిని దోషులుగా, దొంగలుగా చిత్రీకరించి.. ఆ భూముల చట్టాలను కొద్దిమందికి చుట్టాలుగా మార్చి.. వేలాది ఎకరాలు కొల్లగొట్టారు" అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని, చెప్పినట్లే.. ప్రజల అభిప్రాయాలను సేకరించి.. రైతు సమస్యల శాశ్వత పరిష్కారానికి సరళంగా భూ భారతి చట్టం తీసుకొచ్చామని చెప్పారు.

మిమ్మల్ని సంపూర్ణంగా విశ్వసిస్తున్నా

తమ ప్రభుత్వం రెవెన్యూ సిబ్బందిని సంపూర్ణంగా విశ్వసిస్తుందని, వారిని దొంగలు, దోపిడిదారులు, అవినీతిపరులుగా చిత్రీకరించబోదని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. వ్యక్తులు తప్పు చేస్తే కఠినంగా ఉంటామని, అంతే తప్ప వ్యవస్థను దోషిగా నిలబెట్టడాన్ని వ్యతిరేకిస్తామని అన్నారు. ఇంత గొప్ప లక్ష్యాన్ని ప్రజలకు చేరవేసే ప్రతినిధులు రెవెన్యూ సిబ్బందేనని, భూ భారతిని అమలు చేసేది వారేనని, ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే వారి ద్వారానే సాధ్యమవుతుందని చెప్పారు. గ్రామాలకు వెళ్లి.. ప్రతిష్ఠకు ఎక్కడ భంగం కలిగిందో.. అక్కడే ప్రక్షాళన చేసి, త ప్పులను కడిగేయాలని పిలుపునిచ్చారు. ప్రజా దర్బార్లు నిర్వహించి రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సిబ్బంది ఏ గ్రామానికి వెళ్లినా రైతులు భోజనం పెట్టి, గౌరవం ఇచ్చే విధంగా భూముల సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

ప్రతి కమతానికి భూధార్

మనుషులకు ఆధార్ ఉన్నట్లే.. భూమికి భూధార్ తీసుకొస్తామని సీఎం రేవంత్ చెప్పారు. ప్రతి కమతానికి భూధార్ నంబర్ ఇస్తామని, భూమి సరిహద్దులను పక్కాగా కొలిచి కార్డులు జారీ చేస్తామని ప్రకటించారు. రాబోయే రోజుల్లో కొలతలు వేసి.. హద్దులు నిర్ణయించి.. భవిష్యత్తులో ఏ సమస్యలు రాకుండా చట్టాలను బలోపేతం చేద్దామన్నారు.

హక్కు కల్పించేందుకే భూ భారతి: భట్టి

భూమిపై హక్కులు కోల్పోయిన రైతులకు తిరిగి హక్కు కల్పించే ఉద్దేశంతో భూ భారతి చట్టం తీసుకొచ్చామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సరళంగా.. సామాన్యులకు అర్థమయ్యేలా.. ఎటువంటి మతలబులూ లేకుండా తీసుకొచ్చిన అద్భుత చట్టమిదని చెప్పారు. "భూమితో పెనవేసుకున్న రైతుల జీవితాల్లో అల్లకల్లోలం సృష్టిస్తూ ధరణి చట్టం తెచ్చారు. పదేళ్లపాటు అసెంబ్లీలో చర్చకు వచ్చిన ప్రతి సందర్భంలో ధరణి శాపంగా మారిందని, రైతుల హక్కులను కొద్దిమంది పెత్తందారుల కాళ్ల దగ్గర పెడుతున్నారని చెబితే ఆనాటి పాలకులు పట్టించుకోలేదు. 24 లక్షల ఎకరాలపై హక్కులను కాలరాశారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే ధరణిని బంగాళా ఖాతంలో వేస్తామని చెప్పాం.. చెప్పినట్లే చేశాం" అని తెలిపారు.

ధరణిని రహస్యంగా చేశారు: పొంగులేటి

"కొత్త రాష్ట్రంలో కొత్త చట్టాలు చేయడం సాధారణం. కానీ, చట్టం చేస్తే అది ప్రజలకు చుట్టంలాగానో.. ఉపయోగకరంగానో ఉండాలి. కానీ, గత పాలకులు వారి స్వార్థం కోసం.. నాలుగు గోడల మధ్య నలుగురు వ్యక్తులు కూర్చుని చట్టం చేశారు. రూల్స్ లేవు. దొరగారికి ఏ ఆలోచన వస్తే.. అదే నిబంధన. వాళ్లు చెప్పినట్లు చేయలేదనే వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేశారు. ధరణి చట్టంతో ప్రజలు అష్టకష్టాలు పడ్డారు. ఆస్తులు కాపాడుకోలేక.. రికార్డులో పేరు లేదని ప్రజలు పడిన ఆవేదన అంతా కాదు. భూ ఆసాములకు కంటి మీద లేకుండా చేశారు" అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా చేసిన ధరణి చట్టాన్ని ఇచ్చిన మాట ప్రకారం బంగాళా ఖాతంలో వేశామని, ప్రజలకు ఉపయోగకరమైన భూ భారతి చట్టాన్ని తెచ్చామని ప్రకటించారు. 18 రాష్ట్రాలకు ఉద్యోగులను పంపి.. ఉత్తమ చట్టాల్లోని అంశాలను సేకరించి ప్రజలు కోరుకున్నట్లు చట్టాన్ని తయారు చేశామన్నారు. ప్రజా పాలనలో అధికారులు గ్రామాలకు వచ్చి దరఖాస్తులు తీసుకుంటారని, ప్రతి గ్రామంలో ఎమ్మార్వో రోజంతా ఉంటారని చెప్పారు. జూన్ ఒకటో తేదీలోపు ప్రయోగాత్మకంగా అమలు చేసే గ్రామాల్లో సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. "చాలామంది సీఎంలు ఉంటారు. మంత్రులుంటారు. కానీ, సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్‌లో మంత్రిగా.. ఈ చట్టం చేసే అవకాశం కలిగినందుకు నా జన్మ ధన్యమైంది" అంటూ హర్షం వ్యక్తం చేశారు.

తొలుత 4 మండలాల్లోనే..

భూ భారతి పోర్టల్‌ను తొలుత నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం, కామారెడ్డి జిల్లా లింగంపేట, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, నారాయణపేట జిల్లా మద్దూరు మండలాల్లో ఈ వెబ్‌సైట్ పైలట్ ప్రాజెక్టుగా అమలు కానుంది. జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ పోర్టల్ సేవలను విస్తరించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

సన్నబియ్యం లబ్ధిదారులే మా ప్రభుత్వ బ్రాండ్ అంబాసిడర్లు

సన్నబియ్యం లబ్ధిదారులే తమ ప్రభుత్వ బ్రాండ్ అంబాసిడర్లని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లాలోని అక్బర్‌పేట గ్రామానికి చెందిన కూతురి లక్ష్మి కుటుంబానికి 24 కిలోల సన్నబియ్యం రేషన్ వచ్చింది. ఆ బియ్యాన్ని ఆమె అన్నం వండి గ్రామంలో సహపంక్తి భోజనం పెట్టింది. ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. కూతురి లక్ష్మికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ పథకం పేదల జీవితాల్లో ఎంతటి ఆనందం నింపిందో చెప్పే ప్రయత్నాన్ని లక్ష్మి చేసిందని అన్నారు.

# అకాల.. కలవరం

ఏప్రిల్ నెలల్లోనే అసాధారణంగా ఎండలు పెరిగి రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గత నెలలో దేశంలో అనేకచోట్ల 40 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అదే తీవ్రత రోజుల తరబడి కొనసాగుతూనే ఉంది. వచ్చే నెలలో కొన్నిచోట్ల 50 డిగ్రీల మార్కుకు ఉష్ణోగ్రతలు చేరుకునే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. వచ్చే నెలలో కురిసే అకాల వర్షాలు మరింత కలవరపెడతాయని ఆంధ్ర విశ్వవిద్యాలయం వాతావరణ విభాగం విశ్రాంత ఆచార్యుడు ఓఎసఆర్‌యూ భానుకుమార్ హెచ్చరించారు. రైతులకు మరింత మెరుగైన టెక్నాలజీతో సమాచారం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందన్నారు.

క్యుములోనింబస్ మేఘాలు, పిడుగులు

వేసవి తీవ్రత పెరిగేకొద్దీ పొడిగాలి ఒత్తిడితో తడిగాలి పైకి లేచి క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడతాయి. భూఉపరితలం నుంచి మేఘాలు పైకి వెళ్లే కొద్దీ దాంట్లో ఉష్ణోగ్రతలు తగ్గి.. ఆరు కిలోమీటర్లు దాటిన తరువాత మైనస్ డిగ్రీలు ఉంటుంది. దీంతో మేఘాల్లో మంచు గడ్డలు ఏర్పడతాయి. అలా 12 నుంచి 13 కిలోమీటర్లు ఎత్తు వరకు మేఘాల్లో మైనస్ 80 డిగ్రీలు ఉంటుంది. ఆరు కిలోమీటర్లు దాటిన తరువాత మంచు గడ్డల వల్ల మేఘాల బరువు పెరిగి, 12 నుంచి 13 కి.మీ.కు వెళ్లేసరికి బరువు భరించలేక ఆ మేఘాలు విచ్ఛిన్నమవుతాయి. దీనినే క్లౌడ్ బరస్ట్ అంటారు. ఆ క్షణాల్లో ప్రచండ వేగంతో గాలులు వీస్తాయి. అప్పుడే కళ్లు మిరుమిట్లు గొలిపేలా మెరుపులు, ఉరుములు సంభవిస్తాయి. పిడుగులు పడతాయి. ఇదంతా ఐదు నిమిషాలకు అటుఇటుగా ముగిసి భారీ వర్షం ప్రారంభమవుతుంది పైనున్న మంచుగడ్డలు కింద పడేటప్పుడు కొన్ని కరిగిపోగా మిగిలినవి వడగళ్లుగా భూమిపై పడతాయి. అంత వేగంగా జరిగే ప్రక్రియలో ప్రతిదీ అత్యంత వేగంగానూ, ప్రమాదకరంగా ఉంటుందని వాతావరణ నిపుణులు తెలిపారు. ప్రస్తుతం ఉపగ్రహ ఛాయాచిత్రాల ద్వారా మేఘాల తీవ్రతను గుర్తిస్తున్నారు. క్యుములోనింబస్ మేఘాలు ఉధృతంగా ఉన్నప్పుడు ప్రజలు ఆరుబయట సంచరించవద్దని హెచ్చరికలు చేస్తున్నారు. దీనికి సంబంధించి భారత వాతావరణ శాఖ నౌకాస్టు విధానం కొంతకాలం క్రితమే అందుబాటులోకి తెచ్చింది. దేశంలో ఏఏ ప్రాంతాల్లో ప్రతిరోజు పిడుగులు, ఈదురుగాలులు, వడగళ్లవానలు పడతాయన్నది ఉపగ్రహ ఛాయాచిత్రం ద్వారా తెలుసుకుని వెంటనే రాష్ట్రాలవిపత్తుల నిర్వహణ సం స్థకు పంపిస్తారు. సమాచారం అందుకున్న కొద్ది నిమిషాల్లో ప్రజల సెల్‌ఫోన్లకు మెసేజ్‌లు వెళుతున్నాయి.

ఎండ, వాన తీవ్రత పెరుగుతుంది

ఆచార్య భానుకుమార్, ఏయూ వాతావరణ విభాగం విశ్రాంత ఆచార్యుడు

గత నెల నుంచే పలుచోట్ల పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరుకున్నాయి. వచ్చే నెలలో కొన్నిచోట్ల గరిష్ఠ ఉష్ణోగ్రత 50 డిగ్రీల మార్కు దాటుతుంది. గాలిలో కార్బన్ డయాక్సైడ్, మిథేన్, తేమశాతం పెరగడంతో వాతావరణంలో అసాధారణ మార్పులు వచ్చాయి. దీంతో ఎండలు పెరగడం, మధ్యాహ్నం నుంచి మేఘాలు కమ్ముకుని వానలు భారీ విధ్వంసం సృష్టించడం జరుగుతోంది. భవిష్యత్తులో అకాల వర్షాలు, పెనుగాలుల విధ్వంసం పెరిగే అవకాశం ఉన్నందున రైతులకు మరింత మెరుగైన టెక్నాలజీతో సమాచారం అందించేందుకు ప్రభుత్వం రూ. 2 వేల కోట్లతో రాడార్లు ఏర్పాటు చేస్తోంది.

## ఘనంగా బీహేర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 14(అక్షరం న్యూస్)**

ఓదెల మండలం లోని పొత్క పల్లి లోశనిగరపు రమేష్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు అదేవిధంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన సింగల్ విండో చైర్మన్ రెడ్డి ఆళ్ల సుమన్ రెడ్డి ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి చైతన్యం వచ్చే విధంగా ప్రజలకు అందరికీ సమాన హక్కులు కల్పించడం కోసం అహెూరాత్రులు కష్టపడి తన విలువైన జీవితాన్ని అంకితం చేసి భారత రాజ్యాంగం తో ఓటు హక్కుతో సమాన హక్కులు కల్పించిన వ్యక్తి బీహేర్ అంబేద్కర్ అని అన్నారు అదేవిధంగా బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక దళితులకే కాదు భారతదేశ ప్రజలందరికీ ఒక ఆదర్శమూర్తి అని తను చేసిన రాజ్యాంగం తోటే ఈరోజు ఇంతమంది వ్యక్తులకు ఉద్యోగ అవకాశం అదే కాకుండా భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి వ్యక్తికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించిన వ్యక్తిని అన్నారు ఇప్పటికి చాలామంది అంబేద్కర్ ఆశయాలను గాలికి వదిలేసి ఇంకా చీకట్లోనే బతుకుతున్నారని ఇలాంటి అవకాశం వచ్చినప్పుడు తప్పకుండా ప్రతి ఒక్కరూ స్పందించి అంబేద్కర్ ఆశయాలను కొనసాగించే విధంగా కృషి చేయాలని ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కలిగే విధంగా కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు


ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కుమారస్వామి మరియు మాజీ సర్పంచులు రెడ్డి శ్రీనివాస్ దాసరి రాజయ్య ఆళ్ల రాజిరెడ్డి మాజీ వైస్ ఎంపిపి అంబాల కొమురయ్య మాజీ పిఏసీఎస్ చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి ప్రస్తుత చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి రెడ్డి రజిని కాంత్ మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు సిరిసెటి రాహుల్ శనిగరపు కుమార్ శంకర్ శ్రీనివాస్ రాజయ్య ప్రవీణ్ వనం సతీష్ అంబాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## పోలీసుల మనోభావాలను దెబ్బతీసేలా అసత్య ఆరోపణలు చేయడం సరికాదు..

### వైరా ఏసీపీ రహెమాన్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14/ వైరా (అక్షరంన్యూస్)

జటపీట రవి అనే వ్యక్తి వద్ద ట్రాలీ డ్రైవర్ గా పని చేస్తున్న మల్లుపల్లి గ్రామానికి చెందిన వివాహితుడైన ఓరుసు నరసింహారావు 30 సం,, అనే వ్యక్తి ఓ మైనర్ బాలికను మాయ మాటలతో ఏప్రియల్ 8 న కిడ్నాప్ చేశార బాలిక తల్లిదండ్రులు ఏప్రియల్ 10న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొణిజర్ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని వైరా ఏసీపీ రహెమన్ తెలిపారు. అప్పటికే సెలవు పై వెళ్లిన కొణిజర్ల ఎస్సై ఈరోజు తిరిగి విధులకు హజరైయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈరోజు బాలిక తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ కు వచ్చి బాలిక కిడ్నాప్ కేసులో రామనరసయ్య నగర్ కు చెందిన జటపీట రవి ప్రోద్బలంతోనే తన మోటార్ సైకిల్ ఇచ్చి కిడ్నాప్ కు సహకారింవారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కొణిజర్ల ఎస్సై జటపీట రవి కి ఫోన్ చేసి మైనర్ బాలిక కిడ్నాప్ కేసు విచారణలో భాగంగా పోలీస్ స్టేషన్ కు రావాలని సూచించారు. కిడ్నాప్ కేసుతో నాకు సంబంధం లేదని జటపీట రవి ఫోన్ కాల్ కాట్ చేశాడని తెలిపారు. ఓ మైనర్ బాలిక కిడ్నాప్ కేసు విచారణలో భాగంగా పోలీస్ స్టేషన్ రావాలని సూచించిన కొణిజర్ల ఎస్సై పై వేధిస్తున్నారంటూ.. అసత్య ఆరోపణలు చేస్తూ.... పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సోషల్ మీడియా వేదికగా వీడియో పోస్ట్ చేసి పోలీసుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చేయడం సరికాదని అన్నారు. కిడ్నాప్ కేసును త్వరలోనే చేధించడం జరుగుతుందని, ఈ కేసులో ప్రత్యేక్షంగా, పరోక్షంగా సహకారించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.



## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలలో పాల్గొన్న విజయ బాయి .

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14/ వైరా (అక్షరంన్యూస్)

భారత రాజ్యాంగ నిర్మాత భారతదేశప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహెూన్నతుడు మహానుభావుడు ప్రపంచ మేధావి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు భద్రాద్రి కొత్తగూడెంజిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ ద్ద జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోత్ విజయ బాయి పాల్గొనిఆ మహానీయుడని మనసా స్మరించుకున్నారు.



## పథకాలపై ప్రజల్లోకి ప్రజాప్రతినిధులు

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్):**

ఎస్సీ వర్గీకరణ, పేదలకు సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, భూ భారతి వంటి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే కార్యాచరణను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది. ఈ కీలకమైన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులపైన ఉంచనుంది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం 11 గంటలకు శంషాబాద్ విమానాశ్రయంలోని నోవాటెల్ హెూటల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్షం సమావేశం జరుగనుంది. ఇందులో పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొననున్నారు.

ప్రధానంగా ఎస్సీ వర్గీకరణ, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి వంటి కార్యక్రమాలపైనే ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఈ అంశాలతో పాటు ప్రభుత్వం ఇప్పటికే అమలు చేసిన కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే కార్యాచరణపై పార్టీ ప్రజాప్రతినిధులకు ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేయనున్నారు. జూన్ 2 వరకు ఈ కార్యాచరణ ఉంటుందని పార్టీ వర్గాలు తెలిపాయి. దీంతో పాటు రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిణామాలు, ఇతర అంశాలపైనా చర్చించనున్నట్లు వెల్లడించాయి.

## అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం

గడచిన పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంక్షేమాన్ని మరచిపోయిందని.. తాము కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే ఉద్దేశంతో రూ.లక్ష కోట్లతో వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకంతో 43 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతోందని వెల్లడించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం రూ.5,500 కోట్లను ఆర్టీసీకి చెల్లించామన్నారు. గృహజ్యోతి పథకం కింద 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని, అందు కోసం విద్యుత్ శాఖకు రూ.1,795 కోట్లను చెల్లించినట్లు తెలిపారు. నిరుద్యోగ యువత కోసం రూ.9వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టి సబ్సిడీ రుణాలు అందిస్తున్నామని తెలిపారు. జూన్ 2న యువ వికాసం పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఇస్తామని వెల్లడించారు. ఒక్కో ఇల్లుకు రూ.5 లక్షల చొప్పున 4లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అసెంబ్లీలో ప్రకటించడమే కాకుండా తీర్మానం కూడా చేశామన్నారు. దానిని దేశంలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాహుల్‌గాంధీ నాయకత్వంలో ఢిల్లీలో ఆందోళనలు చేసినట్లు తెలిపారు.

## కారు డోర్ లాక్

ఇంటి ముందు గల తమ మామయ్య కారులోకి ఇద్దరు పిల్లలు ఇవాళ మధ్యాహ్నం 12:30 నిమిషాల ప్రాంతంలో ఎక్కారు. ఈ విషయాన్ని బంధువులు, కుటుంబ సభ్యులు గమనించలేదు. బయట ఎక్కడో ఆడుకుంటున్నారని భావించారు. అయితే మధ్యాహ్నం 2గంటల సమయంలో కారులో చూడగా.. ఇద్దరు చిన్నారులు స్పృహ తప్పి పడి ఉన్నారు. లాక్ తీసి కుటుంబ సభ్యులు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి ఇద్దరు పిల్లలను తరలించారు. చిన్నారులను వైద్యులు పరీక్షించినా ఫలితం లేకపోయింది%౯% అప్పటికే ఆ ఇద్దరు పిల్లలు మృతిచెందారు. చిన్నారుల తల్లిదండ్రుల రోధనలతో ఆసుపత్రి ప్రాగణం దద్దరిల్లింది.

## ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ

వివిధ రాష్ట్రాల్లో పర్యటించి ముందుకెళ్లామని చెప్పారు.రాజకీయాలకు చోటు లేకుండా న్యాయబద్ధంగా ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయడానికి వన్‌మ్యాన్ జ్యుడీషియల్ కమిషన్ పనిచేసిందని ఆయన పేర్కొన్నారు. సోమవారం (ఏప్రిల్ 14) నుంచే.. ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలవుతుందని, అన్ని శాఖల్లోని ఖాళీల లెక్కలూ తీసి, త్వరలో ఎస్సీ వర్గీకరణ ప్రకారం వాటి భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేస్తామని మంత్రి చెప్పారు. అయితే.. గత ఏడాది ఆగస్టు ఒకటో తేదీకి ముందు ఇచ్చిన నోటిఫికేషన్లకు ఈ రిజర్వేషన్లు వర్తించవని, సుప్రీం కోర్టు తీర్పుకు లోబడి రిజర్వేషన్లు వర్తిస్తాయని ఉత్తమ్ వివరించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సామాజిక స్ఫూర్తితో ఎస్సీ వర్గీకరణను ప్రకటించామని ఆయన పేర్కొన్నారు. ఇక.. దళితుల్లో సామాజిక, ఆర్థిక వ్యత్యాసాలు ఉండకూడదని మంత్రి దామోదర రాజనర్సింహ అభిప్రాయపడ్డారు. ఆ ఉద్దేశ్యంతోనే మంత్రి ఉత్తమ్ అధ్యక్షతన కేబినెట్ కమిటీ ఏర్పాటు చేసుకుని.. వేల సంఖ్యలో వచ్చిన విజ్ఞప్తులపై అధ్యయనం చేశామని ఆయన వెల్లడించారు. విద్య, ఉద్యోగాల్లో ఇకపై ఇచ్చే నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గీకరణ అమలవుతుందని.. భారీ స్థాయిలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నామని ఆయన స్పష్టంచేశారు. ఎస్సీ వర్గీకరణ 20ఏళ్ల పోరాటమని గుర్తు చేశారు.

## అంబేద్కర్ అందరివాడు

– మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 14 అక్షరం న్యూస్:**

ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రామగిరి మండలం బేగంపేట గ్రామం లోని హమాలి భవనం వద్ద హమాలి కూలీలతో బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ హక్కులు లేని సమాజంలో హక్కులు కల్పించిన మహాత్ముడు అని ఆయన దారి అనుసరించాలంటే బిడ్డల చదువు కోసం పోరాడాలి. మనందరం సమానత్వంతో, గౌరవంగా బ్రతకడానికి ఆయన రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారు. ప్రతి పౌరుడు ఆయన స్ఫూర్తిని తీసుకుని ముందుకు సాగాలి,"అని పేర్కొన్నారు. అనంతరం బాపూరావు పల్లెలోని ఎస్సీ కాలనీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించి మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, హమాలి కార్మికులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## జై బాపూ జై భీం జై సంవిధాన్ జైత్ర యాత్ర..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 /వైరా (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే మరియు లోక్ సభ ప్రతిపక్ష నేత, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ఆదేశానుసారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , తెలంగాణ ప్రభుత్వ పెద్దలు సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపు మేరకు నిర్వహిస్తున్న జై బాపూ జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం రావినూతల, పెద్ద బీరువల్లి గ్రామాలకు చేరింది. పలు చోట్ల ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు పైడిపల్లి కిషోర్ కుమార్ , కర్నాటి రామ కోటేశ్వరరావు, మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, పలు పార్టీ బాధ్యతలలో ఉన్న పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, మీడియా మిత్రులు పార్టీ కార్యకర్తల తో కలిసి యువనేత బీపీ నాయక్ పాల్గొన్నారు.రాజ్యాంగ పరిరక్షణ ఆవశ్యకత, బీజేపీ దోపిడీ విధానం, బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయం, ప్రజా ప్రభుత్వ లక్ష్యం సాధించిన విజయాలు ప్రజా పథకాలు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపైప్రజలకు వివరించారు.



# విజయవంతమైన రక్తదాన శిబిరం

- రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా135యూ నిట్ల రక్తసేకరణ
- రక్తదానానికియువత ముందుకు రావడం అభినందనీయం
- జిల్లా అడిషనల్ కలెక్టర్: చందర్ నాయక్



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్14/అక్షరంన్యూస్:**

రక్తదానానికి యువత ముం దుకురావడంఅభినందనీయమనిజిల్లాఅడి షనల్ కలెక్టర్ చందర్ నాయక్ అన్నారు భా రత రాజ్యాంగనిర్మాత డాక్టర్ బిఆర్ అంబే ద్కర్135వ జయంతిని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లాతాడ్వాయి మండల కేంద్రం లో సోమవారం తలసేమియావ్యాధితో బా ధపడుతున్న చిన్నారులకోసం కామారెడ్డి ర క్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫె డరేషన్ ఐవిఎఫ్అంబేద్కర్ యువజన సం ఘాలఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్త దానశిబిరానికి ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగామాట్లాడుతూమొట్టమొదటిసారిగారాష్ట్ర చరిత్రలోనే అంబేద్కర్ జయంతి సందర్భంగా135యూనిట్లరక్తాన్ని సేకరించి ఆదర్శంగానిలవడం జరిగిందని తెలిపారు రక్తదానంచేసినరక్తదాతలకుఆయన తన చేతులమీదుగాప్రశంసపత్రాలను అందజేసి వారినిఅభినందించారురక్తానికిప్రత్యామ్నా యమార్గాలులేవని మానవతా దృక్పథంతో రక్తదానానికిముందుకువచ్చిన రక్తదాతల కు రక్తదానశిబిరాన్నివిజయవంతంచేయ డానికి సహకరించినడాక్టర్ బాలు మొహ మ్మద్ జమీల్ అహ్మద్ శివాజీలకు తలసే మియా పురస్కారాలను అందజేసి ఘనం గా సన్మానించారు శిబిరంలో పాల్గొని రక్త దాతలను అభినందించడమేకాకుండా రక్త దానానికి మేము సైతం అంటూ రక్తదానం చేసిన ఎంఈఓ రామస్వామిఎస్సై వెంకటే శ్వర్లుఎల్లారెడ్డిజూనియర్ కళాశాల ప్రిన్సిప ల్ డాక్టర్ నిజాం వ్యవసాయమార్కెట్ కమి టీ చైర్మన్ కపిల్ రెడ్డిలను ప్రత్యేకంగా అభి నందించారు అనంతరం ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలుకామారెడ్డి రక్తదా తల సమూహ అధ్యక్షుడు మొహమ్మద్ జ మీల్ అహ్మద్ లు మాట్లాడుతూ రాష్ట్ర చరి త్రలోనే ఒక మండలంలోఅంబేద్కర్ జయం తి సందర్భంగా 135యూనిట్లరక్తాన్ని సేక రించడం జరగలేదనిఅలాంటి గొప్పసేవా కార్యక్రమానికి ముందుకు వచ్చి రక్తదానం చేసిన రక్తదాతలకు జిల్లానలుమూలలనుం డి విచ్చేసినఅంబేద్కర్ యువజనసంఘాల ప్రతినిధులకు అభినందనలుతెలిపారు రక్త దానశిబిరానికితనవంతుసహాయంగాజ్యూ స్ బాటిల్ వాటర్ బాటిల్ లను అందజేసిన ముస్త్యాలరమేష్ ఐవిఎఫ్ కల్చరల్ విభాగం డి విజన్ చైర్మన్ వందనపు శైలేందర్ ఎం ఎ న్సి డిప్యూటీ మేనేజర్ చింతల సరిత కు ప్ర త్యేక కృతజ్ఞతలు తెలిపారు ఎల్లారెడ్డి పట్ట ణకేంద్రానికిచెందినప్రభుత్వ ఉపాధ్యాయు డు పర్స వెంకటరమణకామారెడ్డి రక్తదాత ల సమూహం ఉపాధ్యక్షుడు25వసారి రక్త దానం చేసినందుకు ఆయనకు ప్రత్యేకంగా అభినందించారుఆయనఎందరికో రక్త దా నం చేస్తూఆపద సమయంలోఆదుకుంటు న్నారని జిల్లాలోనే కాకుండా తెలంగాణలో నిఇతర ప్రాంతాల్లో నిర్వహించేరక్తదాన శిబి రాలకు తన స్వంత ఖర్చులతో వెళ్ళి అరు దైన ఏ నెగిటివ్ గ్రూప్ రక్తాన్ని అందిస్తారని అన్నారు వీరే కాకుండావీరి కుమారులిద్ద రూ కూడా తండ్రి బాటలోనే నడుస్తూ రక్త దానం చేస్తూ ఆదర్శంగా నిలవడం గొప్పవి షయమనిఅన్నారుతలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇప్పటి వరకునాలుగు వేలయూనిట్లకు పైగా రక్తా న్నిసేకరించిభారతదేశంలోనే తలసేమియా చిన్నారులకు అత్యధిక యూనిట్ల రక్తాన్ని సేకరించిన ఘనత కూడా కామారెడ్డి జిల్లాకే దక్కిందని దీనికి గాను ఇండియన్ బుక్ ఆ ఫ్ రికార్డ్స్ లో కూడాచోటుదక్కడం సంతో షకరమైన విషయమని అన్నారుఈ కార్య క్రమంలో కామారెడ్డిరక్తదాతల సమూహ గౌ రవ అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్ ఎర్రం చం ద్రశేఖర్ ఎస్సీ సెల్ ఎల్లారెడ్డి నియోజకవర్గ అధ్యక్షుడు గైని శివాజీమాజీ సర్పంచ్ సం జీవులుమాజీ ఏఎంసీ చైర్మన్ శ్యామ్ రావు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లాఅధ్యక్షుడుమ ద్దెలబాగయ్యఎస్సీఎస్టీ ఉపాధ్యాయసం ఘం అధ్యక్షులు కొంగలవెంకటివ్యవసాయ మార్కెట్ కమిటీ మండలచైర్మన్ నల్లవెల్లి క పిల్ రెడ్డి సేవాదళ్ సంఘ జిల్లా అధ్యక్షుడు లింగాగౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు డు వెంకట్ రెడ్డి యూత్ సభ్యులు చిరంజీ వి మహిపాల్ సంతోష్ సంజీవులుసురేష్ రవిటిఎన్ జ్జీవో జిల్లాఅధ్యక్షుడునరాలవెం కట్ రెడ్డి టిపిటిఎఫ్ జిల్లాఅధ్యక్షుడు లింగం డిటిఎఫ్ అధ్యక్షుడు ప్రభాకర్ కార్యదర్శి దే వ్లాజిల్లాకుచెందినవివిధ మండలాల అం బేద్కర్ సంఘాలనాయకులు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలి

పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 14 అక్షరం న్యూస్**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, భారత రాష్ట్ర సమితి పార్టీ పెద్దపల్లి నియోజకవర్గం ఇన్చార్జి దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈరోజు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పెద్దపల్లి బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ గారి విగ్రహానికి, పెద్దపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్లు, నాయకులు అందరితో కలిసి పూలమాల అలంకరించి నివాళులు అర్పించారు. తదుపరి దాసరి మనోహర్ రెడ్డి గారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ప్రపంచ ప్రఖ్యాత మేధావని, ప్రపంచంలోనే అరుదైన వ్యక్తి వారని పేర్కొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134 జయంతి ఉత్సవాలను ఈరోజు ఘనంగా పెద్దపల్లి పట్టణంలో జరుపుకోవడం జరుగుతా ఉందని, భారతదేశమే గర్వించదగ్గ మహనీయుడు, మాననీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన ఫలితంగానే ఈ రాజ్యాంగం ఏర్పడి, ప్రజలందరూ సమానత్వం, సౌభాతృత్వంతో కలిసి జీవిస్తున్నారన్నారు. అంత గొప్ప మహనీయుని ఆశయాలను మనం తప్పకుండా కొనసాగించుకోవాలనీ, ఆయన ఆశయాలకు అనుగుణంగా ఈరోజు సమాజంలో ప్రతి వ్యక్తి కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అటువంటి మహనీయుని జయంతి ఉత్సవాలను మన దేశంలోనే గాక ప్రపంచంలో కూడా ప్రజాస్వామ్యవాదులందరూ ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారన్నారు. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ప్రజలందరికీ, అంబేద్కర్ వాదులందరికి, నాయకులు అందరికీ, పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ పేరుపేరునా దాసరి మనోహర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, బి ఆర్ ఎస పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకం లో దళిత గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా రుణాలు కేటాయించాలి

**అంబేద్కర్ ఆ శయాల ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి**
**అంబేద్కర్ జయంతి వేడుకల్లో**
**తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్**



**పెద్దపల్లి రూరల్ మార్చి 14 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో దళిత గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా రుణాలను కేటాయించాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొలిసారిగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 34వ జయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బందెల రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో బ్యాంకు లింకేజ్ ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నట్లుగా తెలిపారు. అయితే ఆర్థికంగా వెనుకబడిన దళిత గిరిజన జర్నలిస్టులకు ఉపాధి కల్పించేందుకు ఆర్థిక సహాయం అందించే విధంగా రాజీవ్ యువ వికాస్ పథకంలో ప్రత్యేకంగా పథకాలను కేటాయించి రుణాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత, గిరిజన జర్నలిస్టులు రాజకీయాలు ఇతర సమస్యలపై వార్తలు రాస్తున్నప్పటికీ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దళిత గిరిజనులకు అందించే విధంగా వార్తలు రాయాలని, దళితులు గిరిజనుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని అన్నారు. అప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలు ముందుకు సాగుతాయని అన్నారు. ప్రతి ఒక్క దళిత గిరిజన జర్నలిస్టు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు తమ వంతుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళితులు గిరిజనులు వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం వారి చైతన్యం కోసం మూకు నాయక్ పత్రిక స్థాపించి ఆయన ఆలోచనలను ప్రజలలోకి తీసుకువెళ్లి చైతన్యం చేశారని, అదేవిధంగా దళిత గిరిజన జర్నలిస్టులు కూడా ఏ పత్రికలు ఛానల్లో పని చేసినప్పటికీ దళిత గిరిజనుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం హక్కుల సాధన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చేరేసే విధంగా వార్తలు రాసి అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం మల్లేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జిలకర రమేష్, జిల్లా నాయకులు సీనియర్ జర్నలిస్టు బందెల శ్రీనివాస్, రాగ మల్ల సురేష్ పాల్గొన్నారు.

# డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి ఏప్రిల్ 14 అక్షరం ప్రతినిధి**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని శేరిలింగంపల్లి డివిజన్ లోని గోపినగర్ దర్గా రాగం దంపతులచే తమ సొంత ఖర్చులతో నిర్మించినటువంటి గోపినగర్ అంబేద్కర్ భవన్ యందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిధులుగా విచ్చేసి పూలమాలవేసి నివాళులర్పించారు. అంబేద్కర్ భవన్ లో నూతనంగా ఏర్పాటుచేసిన లైబ్రరీ ని కార్పొరేటర్ సహచరులుతో కలిసి ప్రారంభించారు. అనంతరం గోపినగర్ అంబేద్కర్ భవన్ వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమమును కార్పొరేటర్ ప్రారంభించి స్వయంగా ప్రజలకు వడ్డించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. వారిని స్మరించుకొని వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవటం ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు ఎలా అందాలో గొప్ప నిర్దేశం చేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ఒక జాతికి చెందిన వ్యక్తి కాదని అన్ని వర్గాల ఆరాధ్య దైవమన్నరు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన స్ఫూర్తితో ప్రతిఒక్కరు వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాశిమ్ సర్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రొఫెసర్ పసునూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ భరత్, యాదాగౌడ్, పద్మరావు, నరసింహ, సత్యనారాయణ, ముసలయ్య, రాజా, రమేష్, దస్తగిర్, పెంటయ్య, బాలనాయక్, దేవిప్రసాద్, సత్యనారాయణ, నర్సింలు, ప్రవీణ్, అబ్రహం, గండయ్య, జగదీశ్, యేసు రజాక్, ఖాజా, బాబ్బన్న, రియాజ్, అజాజ్, వెంకటేష్, రాందాస్, అబ్దుల్ ఘని స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గోపనపల్లి చిన్న, పెద్ద చెరువును పట్టించుకోరా?

**చెరువులలో చేరిన మురుగునీటితో చేపల మృత్యువాత**
**పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకొని సిబ్బంది**
**గోపనపల్లి ముదిరాజ్ సంఘం ప్రెసిడెంట్ శంకరి రాజు ముదిరాజ్**

**శేరిలింగంపల్లి ఏప్రిల్ 14 అక్షరం ప్రతినిధి**

శేరిలింగంపల్లి మండలం గోపనపల్లి గ్రామంలోని సర్వే నెంబర్33లో గల చిన్న పెద్ద చెరువులో హెచ్ఎండిఎ నుంచి వస్తున్న సెవెరేజ్ మురుగునీరు కలవడంతో చేరువులోని చేపలు మృత్యువాత పడుతున్నాయని గోపనపల్లి ముదిరాజ్ సంఘం ప్రెసిడెంట్ శంకరి రాజు ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వారు పత్రిక సమావేశం సందర్భంగా మాట్లాడుతూ.. గోపన్ పల్లిలోని చిన్న పెద్ద చెరువులో చేపల పెంపకం చేపట్టి మత్స్య కారులు జీవనోపాధిని పొందుతున్నారని, గత కొంతకాలంగా హెచ్ఎండిఎ సెవెరేజ్ మురుగునీటిని నేరుగా చెరువులో వదులుతుండటంతో చేపలు మృత్యువాత పడుతున్నాయని తెలిపారు. ఇప్పటి వరకూ 25 కింటల్ చేపలు మృత్యు వాత పడ్డాయాని పలుమార్లు హెచ్ఎండిఎ , హెచ్ఎండబ్లు ఎస్ బి అధికారులకు ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని, తద్వారా చెరువులో చేరుతున్న డ్రైనేజీ వ్యర్థాలతో వేలాదిగా చేపలు చనిపోతున్నాయని వాపోయారు. మత్స్య కారులకు జీవనాధారమైన చేపలు మృతి చెందడం వల్ల మత్స్య కారుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సెవెరేజ్ మురుగునీరు



చెరువులో కలవకుండా పైప్ లైన్ ను ఏర్పాటు చేసి అలుగు ద్వారా బయటకు పంపించే ప్రయత్నం చేయాలని కోరారు.

# అంబేద్కర్ జయంతి అంటే ఎంత నిర్లక్ష్యమా...?

**-ఊసే లేని జిల్లా అధికారులు**
**-కుర్ర మహేష్**

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ ఏప్రిల్ 14.**

భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి అంటే ఇంత నిర్లక్ష్యమా అని, వేడుకల్లో జిల్లా అధికారుల ఊసే లేకపోవడం ఏమిటని కుల సంఘాల నాయకులు కుర్ర మహేష్ ప్రశ్నించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన జయంతి వేడుకలకు ముఖ్య అతిదులుగా రాష్ట్ర ప్రభుత్వ విప్పు డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ హాజరై ప్రసంగించిన అనంతరం ఇతర కార్యకలాపల దృశ్య ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరుకావాలని ప్రభుత్వ పెద్దలు ప్రసంగాలు ముగించి వెళ్ళసాగినారు కుల సంఘాల నాయకులకు పలు సంఘాల నేతలు ప్రభుత్వ విప్పు స్థానిక ఎమ్మెల్యే గారులను అభ్యర్థించి అభ్యంతరం వ్యక్తం చేసినారు. జిల్లా యంత్రాంగం ఒక అధికారి లేరు, ప్రభుత్వ పెద్దలైన తమరు ఈ సభను వదిలి ఎలా వెలుతారని అభ్యర్థించారు.

కనీసం ఒకరిద్దరు అధికారులు ఐన జిల్లా దళిత గిరిజన బలహీన వర్గాల సమస్యలు వినడానికి దిక్కులేరనిఅన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి ఎలా ఈ సభను నడుపుతారని అసంతృప్తి వ్యక్తం చేసినారు. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సభను ప్రభుత్వ యంత్రాంగం జిల్లా అధికారులు ఘనంగా నిర్వహించాల్సి ఉండగా ఒక అధికారి కూడా దిక్కు లేదని వాపోయినారు.



# అంబేద్కర్ ఆశయ సాధన దిశగా మనమంతా కృషి చేయాలి

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**
**-ప్రపంచ మేధావి భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్**
**-విద్య ద్వారా జీవితంలో ఉన్నత స్థాయి సాధ్యం**
**-బస్టాండ్ చౌరస్తా ను అంబేద్కర్ కూడలిగా నామకరణం చేయాలి**
**-దసరా నాటికి పెద్దపల్లిలో బస్సు డిపో ప్రారంభానికి కృషి**

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -14 అక్షరం న్యూస్

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం మనమంతా కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తెలిపారు. సోమవారం రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతినీ పురస్కరించుకొని బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో లిఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావులి పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి, అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ,లి ప్రపంచంలోని 102 దేశాల వ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని, ఇంత గొప్పగా జయంతి వేడుకలు జరుపుకుంటున్న మహనీయుడు అంబేద్కర్ మాత్రమేనని, ప్రతి ఊరు ప్రతి వాడలో , పల్లె పట్టణం అనే తేడా లేకుండా గొప్పగా జయంతి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. 1950 జనవరి 26న రాజ్యాంగ ఆమోదం పొంది గణతంత్ర దేశంగా ఆవిర్భవించిందని, ఎస్సీ ఎస్టీ బీసీలకు, మహిళలకు, కులాలకు మతాలకు అతీతంగా ఓటు హక్కు అంబేద్కర్ కల్పించారని తెలిపారు. అంబేద్కర్ దూర దృష్టితో అనేక సమస్యలను పరిష్కారం చూపుతూ రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నామని అన్నారు. పార్లమెంటులో కూడా అంబేద్కర్ ను పాలక పక్షాలు అవమానించేలా వ్యాఖ్యలు చేయడం విచారకరమని అన్నారు.

దేశ స్వాతంత్ర్య ఉద్యమం లో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్త , విద్యావేత్తగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు. అంబేద్కర్ చిన్నతనం నుంచి అనేక అవమానాలు ఎదుర్కొన్నారని, సమాజంలో ఉన్న కుల వివక్ష, హెచ్చుతగ్గులు తొలగించాలనే ఆశయంతొ ఆయన పోరాడారని అన్నారు. అంబేద్కర్ చిన్నతనం నుంచి విద్య ప్రాముఖ్యతను గుర్తించి గొప్ప చదువులు చదివారని, విదేశాల్లో అంబేద్కర్ మేధస్సుకు చాలా గొప్ప పదవులు, అవకాశాలు వచ్చినప్పటికీ భారత దేశంలో ఉన్న వెనుకబాటుతనం, అంటరానితనం తొలగించాలనే ఉద్దేశంతో అంబేద్కర్ తన జ్ఞానాన్ని దేశ అభివృద్ధి కోసం, బడుగు బలహీన వర్గాల జీవితంలో మార్పు తీసుకొని రావడానికి ఉపయోగించారని ఎమ్మెల్యే తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగానే తాము నేడు పదవులు అనుభవిస్తున్నామని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. భారత దేశంలో నూతన రాష్ట్రాల ఏర్పాటుకు అనుకూలంగా రాజ్యాంగం రచించారని, అసెంబ్లీ తీర్మానం వ్యతిరేకంగా రాష్ట్ర ఏర్పాటు హక్కు కేంద్రం చేతిలో పెట్టారు కాబట్టి మన రాష్ట్రం వచ్చిందని అన్నారు. పెద్దపల్లిలోని బస్టాండ్ చౌరస్తా ను అంబేద్కర్ కూడలిగా నామకరణం చేయాలని ఎమ్మెల్యే ప్రతిపాదించారు. దసరా నాటికి పెద్దపల్లి బస్సు డిపో పనులు పూర్తి చేసి ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. అంతకుముందు సమావేశంలో వివిధ సంఘాల నాయకులు, అధికారులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటి చైర్ పర్సన్ స్వరూప, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి వినోద్ కుమార్, జిల్లా అధికారులు, టి.ఎన్.జి.ఓ. జిల్లా అధ్యక్షుడు బొంకూరీ శంకర్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు, వివిధ దళిత సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ ప్రదాత, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు భారతరత్న డాక్టర్ భీం రావు అంబేద్కర్





## తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డంప్రసాద్ కుమార్.

వికారాబాద్, ఏప్రిల్ 13,అక్షరం న్యూస్:

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాల్లో భాగంగా వికారాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి సోమవారం శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి లతో కలసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ....మహనీయులు ఇచ్చిన స్ఫూర్తి భవిష్యత్తు సమాజానికి సామాజిక బాధ్యత, సమాజ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు.
రాజ్యాంగమే ఈ దేశానికి, ప్రజలకు రక్ష, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరి మీద ఉందని స్పీకర్ తెలిపారు. రాజ్యాంగం కింద మనం ఎలా స్వేచ్ఛగా బతుకున్నామో రాజ్యాంగ పరిరక్షణకు ఎలా వ్యవహరించాలో భవిష్యత్తు తరాలకు తెలవాలని సూచించారు.
అంబేద్కర్ అనేది ఒక పేరు కాదు, అది ఈ దేశ ప్రజల జీవన రేఖ. దళిత, బడుగు బలహీన వర్గాల జీవితాలకు వెలుగును ఇచ్చిన సూర్యుడు అన్నారు.
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఒక నక్షత్రం, ఎందుకంటే నక్షత్రం స్వయం ప్రకాశితం. తాను వెలుగుతూ..తన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలకు వెలుగులు పంచుతుంది. నక్షత్రం మాదిరిగానే అంబేద్కర్ గారు తాను జీవితంలో అత్యున్నత
స్థానానికి వెలిగి... తన చుట్టూ ఉన్న సమాజానికి వెలుగులు పంచిన మహనీయుడు బాబాసాహెబ్ అన్నారు.ఈరోజు దేశంలో అట్టడుగు వర్గాలు విద్య, ఉద్యోగాలలో తమ వాటాను పొందుతూ, రాజకీయ రంగాలలో కీలకమైన పదవులలో ఉంటున్నారు అంటే దానికి కారణం అంబేద్కర్ గారే కల్పించిన రిజర్వేషన్లు మాత్రమేనని,ఆయన రాసిన రాజ్యాంగం వల్లనే నేను ఈ రోజు రాష్ట్రంలో అత్యున్నత పదవి అయిన శాసనసభ సభాపతి అయ్యాను.భారతదేశంలో ఉన్న భిన్నత్వం ప్రపంచంలో ఏ దేశంలో లేదు . భిన్న కులాలు, విభిన్న భాషలు, భిన్న జాతులు, భిన్న మతాలు భిన్న సంస్కృతులు ఉండడం వల్ల మన రాజ్యాంగం రాయడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని, ప్రపంచంలోని దాదాపు 60 ప్రజాస్వామ్య దేశాల రాజ్యాంగాలను పరిశీలన చేసి అతి విలువైన మన రాజ్యాంగాని రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపొందించడం జరిగిందని తెలిపారు.అణగారిన వర్గాల ప్రజలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో సమాన అవకాశాలను అందిపుచ్చుకుని అభివృద్ధి పథంలో నడవడానికి డా. బీ. ఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ బద్ధమైన రిజర్వేషన్లు ఒక కారణమని ఆయన తెలిపారు.జీవనది ఎల్లప్పుడూ ఎలా ప్రవహిస్తుందో అలాగే అంబెద్కర్ విజ్ఞానం శతాబ్దాల పాటు ఈ దేశ యువతకు స్ఫూర్తిని ఇస్తుందని ఆయన తెలిపారు.
రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలు రెండు అటు పాలకులను, ఇటు ప్రజలను, క్రమశిక్షణమైన పద్ధతుల్లో దేశ ప్రగతికి తోడ్పడుతున్నాయి. అంబెద్కర్ రచించిన రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడుకి సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా సమానమైన అవకాశాలు కల్పించిందని ఆయన పేర్కొన్నారు.పూరి గుడిసెలో, గిరిజన గూడేలల్లో పుట్టిన వారు కూడా దేశ అత్యున్నత పదవులు పొందుతున్నారంటే అంటే దానికి ఏకైక కారణం అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ల పుణ్యమే అని ఆయన తెలిపారు.రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులు, స్వేచ్ఛ స్వాతంత్ర్యం, సంక్షేమ కార్యక్రమాల అమలు అందరికీ అందాలి అప్పుడే అంబేద్కర్ కన్న కలలు నెరవేరుతాయని స్పీకర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలన్నారు. విభిన్న ప్రాంతాలు, భాషలు కలగలిసి జీవిస్తున్న దేశంలో కులాలకు, మతాలకు అతీతంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కలెక్టర్ కొనియాడారు. చిన్ననాటి నుండి వివక్షకు గురి అయినప్పటికీ, బాధలను అధిగమించి ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహా గొప్ప వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ ఆయన అన్నారు.
జయంతి ఉత్సవాల్లో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె కాలే యాదయ్య, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్డీఓ వాసుచంద్ర, ఎస్సిడి డబ్ల్యూఓ మల్లేశం, ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, పెద్ది అంజి, బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్, దళిత సంఘాల నాయకులు భీమయ్య, శంకర్, పెండ్యాల అనంతయ్య, ఆనంద్, అశోక్, కృష్ణయ్య, రాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు నివాళులర్పించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ - 14 అక్షరం న్యూస్

భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం జిల్లా లికలెక్టర్ కోయ శ్రీ హర్షలి బస్టాండ్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశమైన భారత దేశానికి రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించారని, దేశ అభివృద్ధికి అంబేద్కర్ దిశా నిర్దేశం చేసారని తెలిపారు. ప్రపంచం గర్వించ దగ్గిన గొప్ప మేధావి అంబేద్కర్ అని, ఆయన చూపిన మార్గంలో నడిచి, దేశాన్ని అభివృద్ధిపథంలో తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిన్నతనం నుంచి అనేక వివక్షలను, అవమానాలను ఎదుర్కొని పట్టుదలతో ఉన్నత విద్యలను అభ్యసించి దేశానికి మార్గదర్శకం చేశారని తెలిపారు. అంబేద్కర్ ఏ వర్గానికి చెందిన వారు కాదని, ప్రతి వర్గం లో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించారని , సమాజంలో ఉన్న అసమానతలు తగ్గించేందుకు ఆయన కృషి చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా, జిల్లా అధికారులు, సిబ్బంది, వివిధ సంఘాల ప్రతినిధులు బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, అధికారులు, ఉద్యోగులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## డా అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో పాల్గొన్న కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్.

కొండాపూర్ డివిజన్ ఏప్రిల్ 14 అక్షరం ప్రతినిధి

బడుగు బలహీన వర్గాల కోసం పిడికిలి బిగించిన అభ్యుదయ వాది, భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయ గోవిదుడు, బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని, కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్దిక్ నగర్ లో జరుగుతున్న జయంతి వేడుకల్లో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ, పేదల సంక్షేమం కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్. ఆ మహొన్నత్తుడు చేసిన కృషి వల్లే వెనుకబడిన వర్గాలు స్వగర్వగా ఎదగగల్గుతున్నారని అన్నారు. ఆ మహనీయుడు రచించిన భారత రాజ్యాంగం నేటి మహొన్నత భారతానికి దూక్సీచిగా ఉందని, ఆ మహొన్నతడు చేసిన కృషి ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ సీనియర్ నాయకులు నందు, బసవ రాజు, లక్ష్మి బాయ్, తిరుపతి రెడ్డి, భాస్కర్, వినోద్ యాదవ్, శ్రీను, రవి, గణపతి, రవి శంకర్ నాయక్, జుబెర్, సాగర్ చౌదరి, వెంకటేష్, ఫాజిల్, సాయి కుమార్, చారీ, రాము యాదవ్, బళ్ళు, నయీమ్, అంజయ్య, యాదగిరి యాదవ్, సదరామ్, రమేష్, కుమార్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

- డీ సీ ఎం ఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.
- దళారులకు ధాన్యం విక్రయించి నష్ట పోవద్దని రైతులకు సూచన చేసిన పాయం...

భద్రాద్రి కొత్తగూడెం,పినపాక,ఏప్రిల్ 14(అక్షరంన్యూస్):

సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ధాన్యానికి మద్దతు ధర బోనస్ తో మరోసారి రైతు పక్షపాతి గా నిరూపించుకుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని గడ్డిగూడెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి, లబ్ధి పొందాలని, ఆరుగాలం కష్టపడి పండించిన పంట ను దళారులకు విక్రయించి ఆర్థికంగా నష్ట పోయి, అప్పుల పాలు కావొద్దన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని రైతులు ఆర్థిక పరిపుష్టి సాధించాలని, దేశానికి అన్నం పెట్టే రైతన్న ఆనందం గా ఉంటే ప్రజలంతా సంతోషంగా ఉంటారని అన్నారు. కార్యక్రమం లో వ్యవసాయ శాఖ ఏ డీ ఏ తాతారావు, ఎంపిడిఓ సునీల్ కుమార్, డీ సీ ఎం ఎస్ కో ఆర్డినేటర్ సత్రెడ్డి రవి, ఏవో వెంకటేశ్వర్లు, రైతులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం

- తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్ల రెడ్డి....



భద్రాద్రి కొత్తగూడెం,పినపాక, ఏప్రిల్ 14( అక్షరం న్యూస్):

ఈ.బయ్యారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా పినపాక మండలం తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్ల రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నాడు స్థానిక యువకులతో కలిసి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని మన దేశానికి సంపాదించిన నాయకుడు భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన అడుగుజాడలలో పయనించి ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేస్తూ భావితరాలకు ఆదర్శంగా నిలవాలని అప్పుడే ఆయనకు మనం నిజమైన నివాళులర్పించిన వారు అవుతామన్నారు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని స్వేచ్ఛగా ఆత్మగౌరవంతో బతకడం అలవర్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు, మంచి నడవడిక విద్య ఆర్థిక సౌలంబన ఆత్మ గౌరవానికి పునాదులు అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త బోడ లక్ష్మణ్ రావు, స్థానిక యువకులు కొప్పుల సాగర్, సాంబశివరావు, పంతం నాగరాజు, కాళ్ల నరసింహా, హనుమంతుల సాంబశివరావు (రేమో) పలువురు యువకులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మియాపూర్ లో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

గోపరాజు శ్రీనివాస్ రావు బిఆర్ఎస్ నాయకులు



మియాపూర్ డివిజన్ ఏప్రిల్ 14 అక్షరం ప్రతినిధి

భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల హక్కుల కోసం, ఆధునిక భారతదేశం కోసం అలుపెరగని పోరాటం చేసిన ఆర్థికవేత్త, రాజకీయవేత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ డివిజన్ నడిగడ్డ తాండ, మక్త మహబూబ్పేట్, ఎంఏ నగర్, హఫీజ్పేట్ డివిజన్ లోని అంబేద్కర్ నగర్, పలు ప్రాంతాలలో తోటి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించడం జరిగింది.

## వైభవంగా భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి

బీఆర్ఎస్ యూత్ మాజీ ప్రెసిడెంట్ మరబోయిన రవి యాదవ్





శేరిలింగంపల్లి ఏప్రిల్ 14 అక్షరం ప్రతినిధి

బిఆర్ఎస్ నాయకులు శేరిలింగంపల్లి 106వ డివిజన్లో వైభవంగా భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ ప్రెసిడెంట్ మరబోయిన రవి యాదవ్ మసీద్ బందా సర్కిల్లో, హెచ్ సి యు డిపో ఎదురుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వందనం అర్పించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం యొక్క సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, యువజనులు, కార్యకర్తలు, అభిమానులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. మరబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవితం అనేది అన్ని వర్గాల వారికీ అనుకరించదగినది. ఆయన స్థాపించిన సామాజిక న్యాయం, సమానత్వ సిద్ధాంతాలు ప్రస్తుతం ఉన్నాయి. మనమందరం ఆయన ఆదర్శాలను అనుసరించి, సమాజంలో సమతుల్య అభివృద్ధి కోసం కృషి చేయాలి.

## రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా 134 అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

జ్యోతి నగర్ ఎన్ టి పి సి ఏప్రిల్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత అణగారిన వర్గాల ప్రజలందరిపై ఉందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు.
బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సావాలను ప్రభుత్వ పరంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముందుగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చేపట్టిన భారీ ర్యాలీలో పాల్గొని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవిస్తూ అణగారిన వర్గాలకు రిజర్వేషన్లను కల్పిస్తూ వస్తుందని తెలిపారు. పేద , బడుగు ,బలహీన వర్గాలు బలపడడానికి బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని , అలాంటి రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ బీజేపీ ప్రభుత్వ రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రాజ్యాంగ పరిరక్షణ పేరిట యాత్ర చేపట్టి వ్యతిరేకించడం జరుగుతుందని వెల్లడించారు. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపర్చిన రిజర్వేషన్లు అమావయ్యేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి, ఎస్సి ల కులగణన చేపట్టి రిజర్వేషన్లు పెంచే ప్రయత్నం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారి అరుణ శ్రీ ఎస్సీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి సిపిఎం నాయకుడు యాకయ్య మహిళా నాయకురాల్లో రాజమణి కవిత రెడ్డి కొలీపాక సుజాత తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ నాయకులూ యుగేందర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టగగా ఖని చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ , యుగేందర్ , మహంకాళి స్వామి , తిప్పారపు శ్రీనివాస్ , కాల్వ లింగస్వామి , రవి కుమార్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీని ప్రారంభించారు.



## ఉప ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలసిన సీపీ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మంచిర్యాల జిల్లా మంచిర్యాల పట్టణంలో పలు శంకుస్థాపన కార్యక్రమాలు, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానం లో ఏర్పాటు బహిరంగ సభలో పాల్గొనేందుకు సోమవారం మంచిర్యాల కలెక్టరేట్ లోని హెలిపాడ్ వద్దకు హెలికాప్టర్ లో చేరుకున్న ఉప ముఖ్యమంత్రి గౌరవ భట్టి విక్రమార్కని రామగుండం పోలీస్ కమిషనరేట్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేశారు.

## పెగడపెల్లి నారాయణ,ఎన్టీపీసీ పట్టణ కమిటీ అధ్యక్షులు దొమ్మేటి శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిలి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 14. పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ ఆల్ ఇండియా యువజన సంఘం కోకన్వీనర్ పెగడపెల్లి నారాయణ,ఎన్టీపీసీ పట్టణ కమిటీ అధ్యక్షులు దొమ్మేటి శేఖర్ ఆధ్వర్యంలో మెడిపల్లి సెంటర్ నుండి ర్యాలీతో వెళ్లి ఎఫ్సీఐ క్రాస్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన వివిధ సంఘాల నాయకులు,మహిళలు మరియు కాంగ్రెస్ పార్టీ రెండోవ డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్టీపీసీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అసిఫ్ పాషా పాల్గొని బాబా సాహెబ్ అంబేద్కర్ కి పూలమాలవేసి నివాళులు అర్పించి అనంతరం అసిఫ్ పాషా మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరివాడని రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు కావలసిన అవసరాలను హక్కులను తెలియజేసిన గొప్ప మహా నియుడానిప్రజలకు రిజర్వేషన్లు హక్కులు కల్పించిన గొప్ప నాయకుడు కుల వ్యవస్థను రద్దు చేయడానికి కుల నిర్మూలన ప్రతిపాదించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఈ సందర్భంగా అయినా కొనియాడారు.ర్యాలీ అనంతరం 500 మందికి అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దళిత సంఘాల నాయకులు మహిళలు మరియు వివిధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టిపిసి రామగుండం తెలంగాణ ఆధ్వర్యంలో 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు






**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

: భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని ఎన్టిపిసి రామగుండం తెలంగాణ ప్రాజెక్టుల ఆధ్వర్యంలో యాజ మాన్యం పర్మినట్ టౌన్షిప్ లో ఘనంగా నిర్వహించింది. అంబ ేద్కర్ పార్క్ ల జరిగిన జయంతి వేడుకల కార్యక్రమానికి జనరల్ మేనేజర్శ్రీ అలోక్ కుమార్ త్రిపాఠి, ఐ ఎన్ టి యు సి సెంట్రల్ ఎన్బిసి మెంబర్. బాబర్ సలీం పాషా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంబే ద్కర్ చిత్రపటానికి పూల మా లలు వేశారు అంజలి ఘటిం చారు. అనంతరం జనరల్ మేనేజర్త్రిపాఠి తన ప్రసం గంలో, డాక్టర్ అంబేద్కర్ సమానత్వం, ఐక్యత మరియు సామాజిక న్యాయం యొక్క దార్శనికతను అనుసరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. భారతదేశం అడ్డంకులు లేని మరియు ప్రగతిశీల భవిష్యత్తు వైపు కదులుతున్నప్పుడు, డాక్టర్ అంబేద్కర్ వంటి దార్శనికులకు నిజమైన నివాళి సమిష్టి సహకారం ద్వారా వారి కలలను వాస్తవంలోకి మార్చడంలో ఉందని ఆయన వ్యాఖ్యానించారు.సమావేశంలో ప్రసంగించిన సెంట్రల్ ఎన్బిసి నాయకుడు శ్రీ బాబర్ సలీమ్ పాషా, బాబా సాహెబ్ ఆదర్శాలను సాకారం చేసుకోవడానికి ఐక్యత మరియు సోదరభావం కోసం పిలుపునిచ్చాడు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో, బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేయడంలో డాక్టర్ అంబేద్కర్ కీలక పాత్రను వివరించారు..ఈ కార్యక్రమంలో ఏజీఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ సిగ్దర్ గుర్తింపు యూనియన్ ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ నేతలు వేముల కృష్ణ ఆరేపల్లి రాజేశ్వర్ బండారి కనకయ్య రాజనర్స య్య కే వెంకటస్వామి మాజీ కార్పొరేటర్ కొలిపాక సుజాత ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు మహేందర్ నవనీత్ రాథోడ్ అధికారుల సంఘం నేతలు సిఐఎస్ఎఫ్ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీహార్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 14(అక్షరం న్యూస్)**

ఓదెల మండలం లోని పొత్క పల్లి లోశనిగరపు రమేష్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు అదేవిధంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన సింగల్ విండో చైర్మన్ రెడ్డి ఆళ్ల సుమన్ రెడ్డి ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి చైతన్యం వచ్చే విధంగా ప్రజలకు అందరికీ సమాన హక్కులు కల్పించడం కోసం అహోరాత్రులు కష్టపడి తన విలువైన జీవితాన్ని అంకితం చేసి భారత రాజ్యాంగం తో ఓటు హక్కుతో సమాన హక్కులు కల్పించిన వ్యక్తి బీహార్ అంబేద్కర్ అని అన్నారు అదేవిధంగా బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక దళితులకే కాదు భారతదేశ ప్రజలందరికీ ఒక ఆదర్శమూర్తి అని తను చేసిన రాజ్యాంగం తోటే ఈరోజు ఇంతమంది వ్యక్తులకు ఉద్యోగ అవకాశం అదే కాకుండా భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి వ్యక్తికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించిన వ్యక్తిని అన్నారు ఇప్పటికి చాలామంది అంబేద్కర్ ఆశయాలను గాలికి వదిలేసి ఇంకా చీకట్లోనే బతుకుతున్నారని ఇలాంటి అవకాశం వచ్చినప్పుడు తప్పకుండా ప్రతి ఒక్కరూ స్పందించి అంబేద్కర్ ఆశయాలను కొనసాగించే విధంగా కృషి చేయాలని ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కలిగే విధంగా కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కుమారస్వామి మరియు మాజీ సర్పంచులు రెడ్డి శ్రీనివాస్ దాసరి రాజయ్య ఆళ్ల రాజిరెడ్డి మాజీ వైస్ ఎంపిపి అంబాల కొమురయ్య మాజీ పిఏసీఎస్ చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి ప్రస్తుత చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి రెడ్డి రజిని కాంత్ మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు సిరిసెటి రాహుల్ శనిగరపు కుమార్ శంకర్ శ్రీనివాస్ రాజయ్య ప్రవీణ్ వనం సతీష్ అంబాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# పేదవాడి గొంతుక భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**– ఆర్థిక,సామాజిక,రాజకీయ స్వేచ్ఛ హక్కుల కోసం పోరాడి సాధించిన మహోన్నతమైన వ్యక్తి...ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్.**



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ ఏప్రిల్ 14.**

పేదవాడి గొంతుక, ఆర్థిక సామాజిక, రాజకీయ స్వేచ్ఛ కోసం పోరాడిన మహోన్నతమైన వ్యక్తి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని రాష్ట్ర ప్రభుత్వ విప్పు డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ కొనియాడారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ఎదుట గల బి.ఆర్ అంబేద్కర్ విగ్రహనికి ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూలు కులాలు, ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, విశిష్ట అతిథిగా మహబూబా బాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈ సందర్భంగా రామచంద్రనాయక్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా మహోన్నతమైన భారత రాజ్యాంగాన్ని రచించి అందించిన గొప్ప వ్యక్తి మానవతావాది పేదవాడి గొంతుక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు, ఆయన రచనల ద్వారాభిన్నత్వంలో ఏకత్వం అనే నినాదంతో భారత దేశ చరిత్రలో పెను విప్లవాత్మక సంస్కరణలు చేపట్టిన అంబేద్కర్ అందరివారు అని అన్నారు.విశిష్ట అతిథి మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారు పనిచేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ దామాషా ప్రకారం వారి వారికి రిజర్వేషన్లను కేటాయించడం జరిగిందని అన్నారు తద్వారా ఎవరికి అన్యాయం జరగకుండా ఉంటుందని తెలిపారు, గతంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దేశ రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేశాయని తెలిపారు.బహుజనులు అందరూ సమిష్టిగా ఉండి విద్య ఉపాధి వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయన కోరారు.వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ భవన నిర్మాణం కోసం నిధులు స్థలం కేటాయించాలని సూచించారు.అనంతరం కులాంతర వివాహాలు చేసుకున్న భాగ్యశ్రీ, రాజేశ్వరి, స్వాతి, జ్యోతి దంపతులకు 2 లక్షల 50 వేల చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందించారు. సాంస్కృతిక సారధి గద్దె రామనరసయ్య, మెరుగు రవీందర్ గౌడ్ బృందాలు బహుజన, అంబేద్కర్ పాటలు పాడారు, బి .ఆర్ అంబేద్కర్ బర్త్ డే కేక్ కట్ చేసారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, ఎస్ డబ్ల్యు ఓ శివ భాస్కర్, డీఎస్పీ తిరుపతిరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు కామా సంజీవరావు, పిల్లి సుధాకర్, గుగులోతు కిషన్ నాయక్, పరికి పండ్ల అశోక్, గుగ్గిళ్ళ పిరయ్య, కొండ్ర ఎల్లయ్య, తప్పెట్ల వీరన్న, సామేలు, దుడ్డేల రామ్మూర్తి, ఇనుగుర్తి సుధాకర్, పొన్నాల యుగేందర్, రామకృష్ణ, మంద శశి, బొడ్డు పెల్లి ఉపేందర్, మందుల రఘు, పడిశాల వెంకన్న, చిరంజీవి, పట్ల మధు, సోమారపు వీరస్వామి, ఆంగోతు చందూలాల్, బోడ లక్ష్మణ్ నాయక్, రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, బానోతు హుస్సేన్ నాయక్, నాసర్, భీమా నాయక్, చిత్తాల సోమన్న, విజయలక్ష్మి, మీసాల సురేష్, చిట్టి మల్ల మహేష్, సురేష్, డాక్టర్ వివేక్, సిహెచ్ రాధా, పులి శ్రీను, మందుల మహేందర్, మునిగంటి వెంకన్న, కుర్ర మహేష్, యశోద భాస్కర్, మదన్ గోపాల్ లోయ, జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాల కోసం అందరూ కృషి చేయాలి

### జి.యం. నరేంద్ర సుధాకరరావు




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 14 అక్షరం న్యూస్ :**

అంబేద్కర్ ఆశయాల కోసం అందరూ కృషి చేయాలని ఆర్ జి –3 జి యం నరేంద్ర సుధాకర్ రావు అన్నారు. సోమవారం భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ (134 )వ జయంతి వేడుకలను సింగరేణి సంస్థ ఆర్.జీ–3 ఏ.పి.ఏ ఏరియాల ఆధ్వర్యంలో స్థానిక రాణిరుద్రమదేవి క్రీడాప్రాంగణంలోని సి.ఇ.ఆర్ క్లబ్ నందు ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలకు రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్య నారాయణ ముఖ్య అతిథులుగా హాజరై పతాకావిష్కరణ గావించి జయంతి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ముందుగా క్రీడా ప్రాంగణంలో గల బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి, చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సి.ఇ.ఆర్ క్లబ్ నందు నిర్వహించిన సభా కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ మన దేశం భిన్న సంస్కృతులు, భాషలు, ప్రాంతాలు, ఆహారపు అలవాట్లు కలిగిన దేశం. సమాన హక్కులతో అందరికీ అభివృద్ధి సాధ్యంకాదనీ, అణగారిన వారికి ప్రత్యేక హక్కులు అవకాశాలు ఉన్నప్పుడే బడుగు, బలహీనవర్గాలు అభివృద్ధి చెందుతాయని అంబేద్కర్ భావించి వారికి ఆ దిశగా హక్కులు కల్పించారన్నారు. ఈ ప్రత్యేక అవకాశాలందుకుని అభివృద్ధి చెందిన వారు తాము పొందిన ఫలాలను ఇతరులకు కూడా అందేలా కృషి చేయాలన్నారు. డా:బి.ఆర్. అంబేద్కర్ కొందరి వాడు కాదని, అందరి వాడని అన్నారు. జయంతి సందర్భంగా స్థానికంగా ఉన్న వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. వేడుకల్లో భాగంగా జానపద కళాకారులు అంబేద్కర్ ఆశయాన్ని, గొప్పతనాన్ని వర్ణిస్తూ గీతాలు ఆలపించారు. ఈ వేడుకల్లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి టి.నాగేశ్వరరావు, ఎస్.టి.లైజన్ అధికారి ఎల్.వినాయక్, ఎస్.సి, ఎస్.టి ఉద్యోగ సంఘాల ప్రతినిధులు బత్తుల శంకర్, బి.కిషన్, బాలంకూస్, జగన్ నాయక్, ఉదయ్ కుమార్, బి.శంకర్, హనుమాండ్లు, భూక్యా రవి , అధికారులు వై.వి.శేఖరబాబు, కె.యాదయ్య, బి.వి.సత్య నారాయణ, గుర్రం శ్రీహరి, రాజేంద్ర ప్రసాద్, ఐలయ్య, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో

# ఘనంగా అంబేద్కర్ జయంతి





**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 14 అక్షరం న్యూస్:**

రామగిరి మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ( 134 )వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించి సెంటినరీ కాలనీలోని మార్కెట్ సెంటర్లో గల ఆయన విగ్రహానికి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ మాట్లాడుతూ మాట్లాడుతూ ముందుగా దేశ ప్రజలందరికీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ శాతబ్దానికి ఒకరుగా పుట్టే మేధావుల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒకరని వారు రాసిన రాజ్యాంగం వల్లనే ఇప్పుడు మనిషికి ప్రేమించే హక్కు, మాట్లాడే హక్కు, భాష హక్కు, మతం హక్కు అంతేకాకుండా మనిషికి బ్రతకడంలో స్వేచ్ఛ హక్కు లభించిందని ఆయన చెప్పారు. అంబేద్కర్ బడుగు బలహీన అణగారిన వర్గాల ఆశ జ్యోతి అని అంతేకాకుండా ఆయన ఒక ఆర్థిక నిపుణులు మరియు న్యాయనిపుణులు, రాజకీయ నిపుణులు,సంఘసంస్కర్త బహుముఖ ప్రజ్ఞాశాలి ఇంకా ఇలా ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ తోట్ల రాజు, పార్టీ సీనియర్ నాయకులు పొన్నం సదానందం,కొత్త కమలాకర్, జానీ బాయ్, గోపాల్ గౌడ్, మహిళా నాయకురాలు రోడ్డ వరలక్ష్మి, యువ నాయకులు కందుల రమేష్, నాంసాని మహేష్, ముక్కెర మణికంఠ, బిఎంఎస్ నాయకులు అరుకాల ప్రసాద్, రౌతు రమేష్ మామిడి స్వామి మర్రి సంతోష్ తిరుపతి సంతోష్ పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు

### సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్



**జ్యోతి నగర్ఎ న్టిపిసి, ఏప్రిల్ 14: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని, ఆయన్ని కేవలం ఒక కులానికో ఒక మతానికి అన్వయించకూడదని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్ అన్నారు. సోమవారం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం, సమతా సైనిక దళ్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన 135 వ జయంతి వేడుకలకు హాజరై అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ జన్మదినం పండుగలా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఎల్లప్పుడూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపారు. చిన్న వాళ్ళ నుంచి పెద్ద వాళ్ళ వరకు అందరికీ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాయకుడు.చిన్న వాళ్ల నుండి ముసలివార్ల వరకు ఆయన ప్రతి ఒక్కరికి స్ఫూర్తిని ఇచ్చాడు, అంబేద్కర్ జయంతి నాడు ఏ రంగానికి సెలవు ఇచ్చిన పాఠశాలలకు మాత్రం సెలవు ఇవ్వకుండా పాఠశాలలు నడపడం వల్ల విద్యార్థులకు విద్యాసముపార్జన జరుగుతుందన్నారు. దీనివల్ల ఎంతోకొంత విషయ పరిజ్ఞానం విద్యార్థులకు అందుతుందన్నారు. ఆయన జయంతి నాడు ఆయా పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు అంబేద్కర్ యొక్క బాల్య, జీవిత చరిత్ర విద్య కోసం ఆయన పరితపించిన తీరు ప్రతి ఒక్క విద్యార్థి గ్రహిస్తాడు అని తెలిపారు, అంబేద్కర్ తన చిన్నతనం నుండి ఎన్నో చిత్కారాలను అవమానాలను ఎదుర్కొన్నారని. అయినా కూడా మొక్కవోని దీక్షతో పట్టుదలతో అనుకున్నది సాధించి మనందరి చీకటి బ్రతుకుల్లో వెలుగులు నింపి అందరికీ స్ఫూర్తి ప్రదాత అయ్యారని తెలిపారు. విద్య అనేది ఉద్యోగానికి కొల మానం కాదని, విద్య వల్ల జ్ఞాన సంపాదన జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు చదువుకున్నప్పుడే జ్ఞానం పొందేందుకు సాధ్యమవుతుందన్నారు. డాక్టర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, ఆయన ఎవరు చదవనని పుస్తకాలు చదివి తన ఇంటిని గ్రంథాలయంగా మార్చిన గొప్ప నాయకుడని అన్నారు. లండన్ యూనివర్సిటీ కొలంబియా యూనివర్సిటీలలో చదివి పట్టభద్రుడయ్యారని,. ఆయన తన విద్యాభ్యాసంలో 18 డిగ్రీలను పూర్తి చేశారని తెలిపారు. అందుకే ప్రపంచం అంబేద్కర్ ని గ్రామ జ్యోతిగా కొనియాడుతున్నదన్నారు. మన దేశ పౌరులు కావడం నిజంగా మన అందరి అదృష్టంగా భావించాలని, స్త్రీల అభ్యున్నతి కోసం సమానత్వం కోసం ఆయన రాజ్యాంగ సభలో హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టి సభ్యులు అడిగినా అనేక ప్రశ్నలకు సమాధానం ప్రచారం చెప్పారు. ఆయన చేసిన కృషికి మహిళలందరూ నేడు స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తూ అన్నీ రంగాలలో దూసుకుపోతున్నారన్నారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఆయుధంగా అందించారని, ఆయనకు ఆజన్మాంతం మనమంతా రుణపడి ఉంటామని, మనం ఏమి ఇచ్చినా కూడా ఆ మహానుభావుని రుణం తీర్చుకోలేనిమని, అందుకే ఆయన యొక్క ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం నాయకులు, సమతా సైనిక దళ్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి అంబేద్కర్ స్ఫూర్తిదాత..

**రాజ్యాంగ పరిరక్షణకోసం పోరాట మార్గాన్ని ఎంచుకోవాలి..**
**భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని ప్రతి పౌరుడు ప్రతిన పూనాలి.**
**లిసిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 134 జయంతిని.**



**భద్రాద్రి కొత్తగూడెం /పాల్వంచ / ఏప్రిల్ 14 /అక్షరం న్యూస్**
అవమానాలు పొందిన చోటే సత్కారాలు పొంది ప్రపంచానికి స్ఫూర్తిదాతగా, మహోన్నత నేతగా ఎగిన డాక్టర్ బీఆర్. అంబేద్కర్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత అని లిసిపిఐ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్లి అన్నారు. నవభారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం పాల్వంచ స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభల్లో వారు మాట్లాడుతూ చిన్నతనంలో ఎదురైన కష్ట నష్టాలను ఎదుర్కొవడంతో పాటు అవమానాలను చిరునవ్వుతో దిగమింగి న ధీశాలి అంబేద్కర్ అని కొనియాడారు. దేశంలో నిమ్న జాతులన్నింటికీ దిశానిర్ధేశం చేసి భారత రత్నగా ఎదిగారన్నారు. రాజ్యాంగం ద్వారానే సాంఘిక అసమానతల్ని రూపుమాపాలని అంబేద్కర్ తెలిపారని, సోషలిజం కోసం ఆయన కలలు కన్నారన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని విస్తృతంగా సమాజంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని, ఆయన ఆలోచనా విధానాన్ని అడ్డుకునేందుకు మతోన్మాదులు కుట్ర పన్నుతున్నారని, ముఖ్యంగా దళితులు, స్త్రీలకు అంబేద్కర్ హక్కులు సాధించిపెట్టారని, ఐతే వీరికి రాజ్యాధికారం వస్తే వారి అటలు సాగవని మతోన్మాద భావజాలం కలిగిన వారు అణగదొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని, వీరి కుయుక్తులను తిప్పికొట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కుల రహిత సమాజం కోసం కృషి చేశారని, సమాజంలో అంటరానితనం, అస్పృశ్యత మొదలగు దురాచారాలకు వ్యతిరేకంగా చివరి వరకు పోరాడారని అన్నారు. సామాజిక న్యాయం లక్ష్యంగానే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని అది నేడు ప్రమాదంలోకి నెట్టబడుతుందని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగం ధ్వంసం చేయబడుతుందని, సామాజిక న్యాయమును చిన్నాభిన్నం చేసి కుల వ్యవస్థను పెంచి పోషించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని తీసుకువచ్చేదానికి పూనుకుంటున్నారని దానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు, అంబేద్కరిస్టులు, ప్రజాస్వామ్యవాదులు పోరాడాలని అన్నారు. అంటరానితనం వివక్షత దోపిడీ లేని నూతన సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు డీ సుధాకర్, ప్రజాసంఘాల నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, చెరుకూరి శేఖర్, చెన్నయ్య, మడుపు ఉపేంద్ర చారి, వైఎస్ గిరి, వల్లపు యాకయ్య, బీవీ సత్యనారాయణ, బానోత్ రంజిత్, రవి, బానోత్ చందులాల్, జరుపుల మోహన్, జకీరయ్య, బాదావత్ శ్రీను, బిక్కు లాల్, ఎస్కే కరీం, ఆవుల సతీష్, ఎర్రగడ్డ ప్రభాకర్, ఆదినారాయణ, బిల్లా రంగయ్య, రాము, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వ్యక్తి న్యాయం పొందే హక్కు కలిగి ఉండాలి

**మంథని బార్ కౌన్సిలర్ అధ్యక్షులు హరిబాబు**
**న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం ప్రారంభం**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 14 అక్షరం న్యూస్:**
భారత రాజ్యాంగం ప్రతి వ్యక్తికి న్యాయం పొందే హక్కు కల్పించిందని మంథని బార్ కౌన్సిలర్ అధ్యక్షులు హరిబాబు అన్నారు. సోమవారం రామగిరి మండలం కలవచర్ల పరిధిలోని గోకుల్ నగర్ లో రాజపూర్ గ్రామానికి చెందిన లాయర్ నూనేటి అంజి యాదవ్ న్యాయ కార్యాలయాన్ని మంథని బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ హరిబాబు,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా లాయర్ హరిబాబు మాట్లాడుతూ గ్రామాలలో న్యాయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రజలకు న్యాయ సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని వారు అన్నారు. మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అంటే ప్రత్యేకంగా పరిచయం చేయనక్కర్లేనీ పేరు చరిత్రలో ఆయనకంటూ కొన్ని పేజీలను సొంతం చేసుకున్న గొప్ప వ్యక్తి అంబేద్కర్ అలాగే స్త్రీ విద్య కోసం, దళితుల హక్కుల కోసం పోరాడిన గొప్ప మహనీయుడు, అంబేద్కర్ వృత్తి రీత్యా న్యాయవాది, ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్త. అంతేకాదు మన భారత రాజ్యాంగం రూపకల్పనలో క్రీయశీలక పాత్ర పోషించిన వ్యక్తి, ఆయన అట్టడుగు స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగిన క్రమాన్ని అందరూ కచ్చితంగా అర్థం చేసుకోవాలనీ అంబేద్కర్ అందరివాడని బాబా సాహెబ్ అంబేద్కర్ గురించి ఈ తరం కచ్చితంగా తెలుసుకోనీ ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ఉన్నత స్థాయికి చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మాజీ సర్పంచ్ పాశం ఓదెలు,మేకల మారుతి యాదవ్,నునేటి రమేష్,పలితం సత్యం యాదవ్, మాటేటి రవి,దొంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న..**

## టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



**.ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)**
ఖమ్మం: బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలో జడ్పీ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి టిజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు పూల మాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన రాసిన రాజ్యాంగం మన దేశానికి ఒక దిశానిర్దేశం అయింది అని, ఆయన కలలు కన్న సమాజాన్ని నిర్మించడమే మనందరి లక్ష్యం అని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం అంబేద్కర్ మార్గదర్శనాన్ని అనుసరిస్తూ, దేశ ప్రజల హక్కులను కాపాడటానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## భారతరత్న,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు సిఐటియు ఘన నివాళి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 14 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో రామగుండంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. అనంతరం సిఐటియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి జిల్లా కోశాధికారి ఎం రామాచారి మాట్లాడుతూ 77 ఏండ్ల స్వాతంత్రానంతరం కూడా అనేక పరిశ్రమల్లో, విద్యాలయాల్లో, పని ప్రదేశాలలో చాప కింద నీరులా కుల వివక్షత కొనసాగుతుంది. కుల దురహంకార హత్యలు జరుగుతున్నాయి. మతోన్మాద బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీ పట్ల వివక్షతలు, దాడులు పెరిగిపోయాయి. భారత రాజ్యాంగం మీద దాడి పెరిగిపోయింది. రాజ్యాంగ హక్కులపై దాడి జరుగుతోంది. కార్మిక హక్కులు కాలరాయపడడానికి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చింది. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం స్థానంలో మనుధర్మాన్ని మరో రీతిలో అమలు చేసే కుట్ర పన్నుతుంది. కాబట్టి వీటికి వ్యతిరేకంగా పోరాటాలు చేయడం ద్వారానే అంబేద్కర్ కి నిజమైన నివాళులు అర్పించిన వారమౌతామని, అందుకు అందరూ చిత్తశుద్ధితో పనిచేసి వివక్షతలు, అసమానతలు లేని సమాజాన్ని స్థాపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, జిల్లా కోశాధికారి ఎం రామాచారి, హమాలీ సంఘం నాయకులు సతీష్, ఎల్లయ్య, వెంకటేష్, కృష్ణ రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ నాయకులు ఎండి యాసిన్, కే తిరుపతి తదితరులు పాల్గొని అంబేద్కర్ కి నివాళులర్పించారు.

## రామగుండం నియోజకవర్గం జనసేన నాయకులు మోతే రవికాంత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా రామగుండం నియోజకవర్గం గోదావరిఖనిలో జనసేన పార్టీ నాయకులు మోతే రవికాంత్ ఆధ్వర్యం లో ఘనంగా అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన కార్యనిర్వాక కార్యదర్శి మంథని శ్రవణ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.శ్రావణ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సిద్ధించిన అనంతరం భారతదేశమంతా ఉత్సవాలు చేసుకుంటుంటే నా దేశానికి ఒక ప్రత్యేకమైనటు వంటి రాజ్యాంగం కావాలని ఆలోచించినటువంటి గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ప్రస్తుత కాలంలో యువత అందరూ కూడా భారత రాజ్యాంగం నిర్మాత అయినటువంటి అంబేద్కర్ గారి స్ఫూర్తిని తీసుకొని సమాజానికి మేలు చేసే విధంగా నడుచుకోవాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బండారి తిరుపతి, ఆశ్రిత్ గౌడ్ , షంషీర్, తుంగపెల్లి కుమార్ మనోజ్, దగడు సాయి , మనోజ్ కుమార్ , సుధాకర్ రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపద్బాంధవుడు వివేక్



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ ఏప్రిల్ 14.**
ఆపదలో ఉన్న వారికి అండగా నేనున్నానంటూ గొప్ప ఔదార్యాన్ని చాటుతున్న మహానేత కిసాన్ పరివార్ సీఈవో వివేక్. జిల్లాలోని మరిపెడ మండలం బంగ్లా ప్రాంతానికి చెందిన పాత్రికేయుడు జిన్న లచ్చయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కిసాన్ పరివార్ సీఈవో వివేక్ ఆదివారం పాత్రికేయుడు లచ్చన్న స్వగృహానికి వెళ్లి పరామర్శించి, అతని పరిస్థితి తెలుసుకుని రూ.. పదివేల చెక్కురూపేనా ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్, మాదిగ హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య, కిసాన్ పరివార్ మరిపెడ మండల కోఆర్డినేటర్ వెంకన్న, వెంకటేశ్వర్లు, సిరోల్ మండల కోఆర్డినేటర్ విష్ణు నాయక్ నరసింహులపేట మండల కోఆర్డినేటర్ గణేష్,శంకర్ నాయక్,శివవర్మ నాయక్ తదితరులు ఉన్నారు.

## రామగుండం ఫెర్టిలైజర్ కంపెనీలో బాబా సాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళి..



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రామగుండం ఫర్టిలైజర్స్ - కెమికల్ లిమిటెడ్ కర్మా గారంలో ఆర్ఎఫ్ సిఎల్ సైట్ ఇన్చార్జ్, సిజిఎం ఉదయ్ రాజహంస అంబేద్కర్ చిత్రప టానికి పూలమాలవేసి నివాళు లర్పిం చారు. ఉదయ్ రాజహంస మాట్లాడుతూ అంబేద్కర్ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, సంఘ సంస్కర్త, భారత రాజ్యాంగాన్ని నిర్మించి బడుగు బలహీన వర్గాల హక్కుల పోరాటం కోసం కృషి చేసిన మహనీయులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఫ్ సిఎల్ అధికారులు,కార్మికులు, ఉద్యోగులు-సిబ్బంది పాల్గొన్నారు.

## 60 సార్లు రక్తదానం చేసినందుకు గాను శ్రీకాంత్ ను సన్మానించిన మున్సిపల్ కమిషనర్



**హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 14(అక్షరం న్యూస్ )**
హుస్నాబాద్ పట్టణానికి చెందిన పైసా శ్రీకాంత్ మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తుంటాడు.మరోవైపు సమాజ సేవలో ముందుంటాడు .ఎవరికైనా ఎలాంటి ఆపద వచ్చిన ముందుంటాడు.అదేవిధంగా ప్రతి సంవత్సరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పైసా శ్రీకాంత్ రక్తదానం చేశాడు.60 సార్లు రక్తదానం చేసినందుకు గాను పైసా శ్రీకాంత్ ను మున్సిపల్ కమిషనర్ టీ. మల్లికార్జున్ గౌడ్ శాలువా కప్పి సత్కరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఎల్లవేళలా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా ఇలాగే స్పందిస్తూ సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలవాలి అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు వున్నారు.

## మతోన్మాద శక్తుల నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకుందాం...

**రాజ్యాంగ పరిరక్షణకోసం ప్రతిన బూనుదాం ..బడుగుల ఆశాజ్యోతి..మానవ హక్కుల దిక్సూచి అంబెద్కర్ ...**
**సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ 134వ జయంతి .. ఘన నివాళులర్పించినకొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.**

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 14/ అక్షరం న్యూస్ - :**
దేశాన్ని పాలిస్తున్న మతోన్మాద శక్తులతో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, ఈ శక్తుల నుంచి రాజ్యాంగాన్ని, దేశాన్ని పరిరక్షుచుకునే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. నవభారత రాజ్యంగా నిర్మాత, భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం, పోస్టాఫీసు సెంటర్, బాబు క్యాంపు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తదితర ప్రాంతాల్లో అంబెద్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడారు. రాజ్యాంగం ద్వారానే సాంఘిక అసమానతల్ని రూపుమాపాలని అంబేద్కర్ తెలిపాడని, సోషలిజం కోసం ఆయన కలలు కన్నారన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని విస్తృతంగా సమాజంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాలకు, మానవ హక్కులకు అంబెద్కర్ దిక్సూచి అని, ఆయన ఆలోచనా విధానాన్ని అడ్డుకునేందుకు మతోన్మాదులు కుట్ర పన్నుతున్నారని, ముఖ్యంగా దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలు, స్త్రీలకు అంబేద్కర్ హక్కులు సాధిం చిపెట్టారని, ఐతే వీరికి రాజ్యాధికారం వస్తే వారి అటలు సాగవని మతోన్మాద భావజాలం కలిగిన వారు అణగదొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. బావితరాలకు మార్గదర్శకుడైన అంబేద్కర్ ఆశయాల సాధనకోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని, ఆయన ఆశయాలకు అనుగు ణగా కుల వ్యవస్థను నిర్మూలించేం దుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరస్వామి, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జున్ రావు, భూక్య దస్రు, జక్కుల రాములు, భూక్య శ్రీనివాస్, ఎస్ కె ఫహీమ్, ధనలక్ష్మి, కె రత్నకుమారి, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కిష్టాఫర్, బత్తుల సురేష్, నేరెళ్ల రమేష్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, పి



సత్యనారాయణాచారి, దుర్గ, బండి నర్సింహా, నూనావత్ గోవిందు, జె గట్టయ్య, మూడు గణేష్, షాహీన్, విజయలక్ష్మి, షమీమ్, ధనలక్ష్మి, మేదిని లక్ష్మి, లక్ష్మీనారాయణ, మాతంగి లింగయ్య, పి ప్రశాంత్, కృష్ణయ్య, జహీర్, దాట్ల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజల సంక్షేమ ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన

**రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు –రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలి**
**మంథని పట్టణంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు**
**101 కోట్ల 90 లక్షల రూపాయల రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు**

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్–14: అక్షరం న్యూస్**

రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజల సంక్షేమ ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన సాగిస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం లిరాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి తో కలిసి మంథని లో పలు గ్రామాలకు రొడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. లిఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని అన్నారు. భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం మేరకు పేదల సంక్షేమమే ప్రధాన అజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మంథని పట్టణం పరిసర ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించామని అన్నారు. ఎక్లాస్ పూర్ నుంచి ఖమ్మం పల్లి రహదారి పునరుద్ధరణ పనులను 11 కోట్ల 90 లక్షలతో, ఖమ్మం పల్లి నుంచి ఓడేడు వరకు 15 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను 30 కోట్లతో, మంథని నుంచి ఓడెడు వరకు 19 కిలో మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను 60 కోట్లతో చేపట్టడం జరిగిందని అన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారం, సులభంగా వాహన మూమెంట్ ఉండేలా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. పగుళ్ల గుట్టలో దేవాలయ దర్శనానికి అనేక ప్రాంతాల నుంచి భక్తులు వస్తున్నారని, వారికి సౌకర్యంగా ఉండే విధంగా 2 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణం పనులు, విద్యుత్ లైన్ పనులు పూర్తి చేసుకున్నామని మంత్రి తెలిపారు. నాణ్యతలో ఎటువంటి లోపం లేకుండా రోడ్డు నిర్మాణ పనులు జరగాలని, దీనిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ఒకసారి రోడ్డు వేస్తే 15 సంవత్సరాల వరకు ఎటువంటి సమస్య రావద్దని మంత్రి సూచించారు. ప్రపంతంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం ఆవిర్భవించడంలో బీఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. అట్టడుగు వర్గాలలో జన్మించి ప్రపంచ మేధావిగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎదిగారని, స్వాతంత్రం వచ్చిన తరువాత మన దేశానికి రాజ్యాంగం రచించడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో మన రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి కాపాడాలని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని తమ పార్టీ, ప్రభుత్వం విధానంగా పని చేస్తుందని అన్నారు. సమగ్ర వర్గాల అభివృద్ధి ధ్యేయంగా, అందర్నీ కలిపి మందుకు తీసుకువెళ్లాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. దశాబ్దాల కాలంగా పెండింగ్ ఉన్న ఎస్సీ వర్గీకరణ అంశం తమ ప్రభుత్వం పూర్తి చేసిందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో మొట్టమొదటిసారిగా రాజ్యాంగ స్ఫూర్తితో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ప్రవేశ పెట్టామని అన్నారు. దళిత వర్గాలకే కాకుండా బడుగు బలహీన వర్గాలకు పేదలకు సమన్యాయం జరగాలని ఆలోచించిన వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, ఆయన స్ఫూర్తి ప్రజలలోకి తీసుకుని వెళ్లే విధంగా మన నాయకుడు పోరాటం చేస్తున్నారని మంత్రి గుర్తు చేశారు. మంథని పట్టణంలో కోటి రూపాయలు ఖర్చు చేస్తూ అన్ని హంగులతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతామని, వీటిలో ఒక చిన్న గ్రంథాలయం స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటావని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించామని, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, సన్న బియ్యం సరఫరా. వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, 15 రోజులలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపడతామని మంత్రి తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్లతో ఇండియా గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు. సోమన్ పల్లి వద్ద 200 కోట్లతో చేపట్టిన యంగ్ ఇండియా గురుకుల పాఠశాల పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు తాలు కట్టింగ్ తో ఇబ్బందులు పడితే మన ప్రజా ప్రభుత్వం కట్టింగ్ కు స్వస్తి పలికి సన్న రకం వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. 25 లక్షల 65 వేల మంది రైతులకు 20 వేల 681 కోట్ల రూపాయల 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి 1800 కోట్ల బోనస్ అందించామని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీ విడుదల చేస్తుందని అన్నారు. లిఅనంతరం మంథని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఆర్ అండ్ బి ఎస్. ఇ. కిషన్ రావు, ఈ ఈ భావ్ సింగ్ , ఆర్డీవో సురేష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఏప్రిల్–14(అక్షరం న్యూస్)

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు ముస్తాబాద్ మండల కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ న్యాయ సలహాదారుల కేంద్రంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ముస్తాబాద్ మండల న్యాయ సేవ సలహాదారుడు కూర సంతోష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బలహీనవర్గాల ప్రజలకు అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం యువత అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. రైతుల సమస్యలు సత్వర పరిష్కారం కోసం వ్యవసాయ న్యాయ సలహా కేంద్రమును సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, పారా లీగల్ వాలంటర్ కూర సంతోష్, ప్రముఖులు మేధావులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

**ఏబివిపి పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా 134వ అంబేద్కర్ జయంతి వేడుకలు**

**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 14 అక్షరం న్యూస్**



భారతదేశం గర్వించదగ్గ మేధావి జాతీయ నాయకుడు భారతరత్న డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఏబీవీపీ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగినది ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం ప్రతి మనిషికి ఆదర్శమని అట్టడుగు స్థాయి నుండి అత్యున్నత స్థాయికి ఎదిగిన అంబేద్కర్ జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు అంబేద్కర్ పోరాట స్ఫూర్తితో ఏబీవీపీ విద్యారంగ సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేస్తున్నదని అన్నారు రాష్ట్రంలో విద్యారంగం గాలికి వదిలేసి కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకోసం అంబేద్కర్ ను ఉపయోగించుకుంటున్నారని అన్నారు జాతీయ నాయకుడైన అంబేద్కర్ ను కొందరు తమ స్వార్థ రాజకీయాలకోసం జాతి నాయకుడిగా చిత్రీకరించుకుని పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు దేశంలో అట్టడుగు స్థాయి ప్రజలకు విద్య వైద్యం రాజ్యాధికారం సిద్దించాలనేది అంబేద్కర్ ఆశయం అని ఆ ఆశయం సాధించే దిశగా ప్రతీ ఒక్కరు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏబివిపి అరవింద విక్రాంత్ సాయి తేజ గణేష్ సాయి ముకుంద నాయకులు తదితరులు పాల్గొన్నారు

## టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వాను సన్మానించిన కామేపల్లి కాంగ్రెస్ నాయకులు..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)**

కామేపల్లి: లింగాల గ్రామం లో కామేపల్లి మండల కాంగ్రెస్ నాయకులతో మర్యాదపూర్వకంగా భేటి అయిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ ఫార్మర్ హెర్ ఫర్ కమిషనర్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గారు, యువ నాయకుడు చరణ్ రెడ్డి గారు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు..



## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్)**



ఓదెల మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఆధ్వర్యంలో ఓదెల రైతు వేదికలో బీహార్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నీవాళ్లు అర్పించారు ఈ సందర్భంగా ఈవో భాస్కర్ మాట్లాడుతూ భారతరత్న బిఆర్ అంబేద్కర్ చూపించిన బాటలోనే ప్రయాణం చేసి ఆయన ఆశయాలను నెరవేర్చాలని కొనియాడారు

## మేడిపల్లి సెంటర్లో అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదానం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో పెగడ్పల్లి నారాయణ దళిత సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతి వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సింగరేణి ఉద్యోగులు, ప్రాంతీయ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ అంబేద్కర్ గారి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ “డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మన భారత రాజ్యాంగ నిర్మాతలు మాత్రమే కాకుండా, సామాజిక సమానత్వం, దళిత హక్కుల పరిరక్షణ కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు. ఆయన ఆశయాల బాటలో ప్రతి ఒక్కరు నడవాలి. ఈ సమాజాన్ని అన్ని వర్గాల అభివృద్ధికి తోడ్పడేలా మార్పులు తీసుకురావాలి” అని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఅంతకు ముందు డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పార్చన చేసి, మౌనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి నారాయణ మహంకాళి స్వామి ఆసిఫ్ కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రామగుండం ఇంచార్జ్ సంధ్యారాణి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి బిజెపి నాయకులు సోమవారం రామగుండం ఎన్టిపిసి ఎఫ్.సి.ఐ టర్నింగ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ కోడూరు రమేష్ మరియు నాయకులు మచ్చ విశ్వాస్, తడగొండ నరసన్న,కుడుముల సంజీవ్,అందే రాజకుమార్ చారి, సిలువేరు అంజి, పల్లికొండ నర్సింగ్, ఇది నూరి చిరంజీవి, పంగ రవి,బండారి శ్యామ్ పటేల్, బియ్యాల మహేందర్, మదర బోయిన రాకేష్,అపర్ణ, జక్కుల పద్మ,ప్రవీణ్ తదితరులు ఉన్నారు..

## అంబేద్కర్ దేశభక్తి యువతకు మార్గదర్శకం



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 14 అక్షరం న్యూస్**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు పెద్దపల్లి బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది అనతరం బిజెపి నాయకులు మాడ్లడుతూ డా.బాబాసాహెబ్ అంబేద్కర్ యువతరానికి చక్కని జీవన ఆదర్శాలను చూపించారనటంలో అతిశయోక్తి ఎంత మాత్రం లేదు లక్ష్యసాధనలో అలుపెరగకుండా ఏటికి ఎదురీదిన ధీశాలి అంబేద్కర్ అని ఆయన త్యాగమయ కర్మమయ తపోమయ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుంటే ప్రతిఒక్క యువతీ యువకుడు తమ జీవితంలో తప్పకుండా విజయం సాధిస్తారని అని తెలిపారు అంబేద్కర్ వ్యక్తిత్వంలోని ప్రధాన గుణం దేశభక్తి పుట్టిన దేశాన్ని తల్లిగా భావిస్తూ ఇక్కడి అందరిని సోదరులుగా చూడగల్గటం కూడా దేశభక్తి అలా అణచివేయబడిన దీనుల్ని సామాజిక బానిసత్వం నుండి విముక్తి చేయటానికి పోరాటం చేసిన అంబేద్కర్ కూడా దేశభక్తుల్లోకెల్లా దేశభక్తుడు అన్నారు రాజకీయ స్వాతంత్ర్యం మాత్రమే చాలదు అన్నివర్గాలకు చెందిన ప్రజల మనస్సులలో ప్రధానంగా అణగారిన ప్రజల్లో కూడా దేశం నాది అనే భావన ఉండాలని అంబేద్కర్ భావించారని అందుకే సామాజిక స్వాతంత్ర్యం రావటానికి ఆయన కృషి చేశాడని కరువులు భయంకర రోగాలు వచ్చినపుడు భారతీయుల పట్ల ఆంగ్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుని నిరసిస్తూ బ్రిటిషు ప్రభుత్వం ఉన్నంతకాలం పరిస్థితులు చక్కబడవు, స్వరాజ్యమే లక్ష్యంగా ముందుకు సాగాలి” అని చెప్పటం,మతం మారే సమయంలో దేశ హితానికి ప్రాధాన్యమివ్వటం రాజ్యాంగ సభలో భారతదేశ చరిత్రని ప్రస్తావిస్తూ చేసిన ఉపన్యాసం వంటివన్నీ అంబేద్కర్ దేశభక్తికి కొన్ని ఉదాహరణలు మాత్రమే అన్నారు అంబేద్కర్లో ఉన్న దేశభక్తిని నేటి యువతరం కొంతైనా అలవర్చుకుంటే దేశ పునర్నిర్మాణం త్వరితగతిన సాధ్యం అవుతుందని అంబేద్కర్ సమానత్వ సాధన కొరకు నిర్వహించిన ఉద్యమాలు అనేకం .కానీ ఒక్క రక్తపు బొట్టు కూడా రాలకుండా నిమ్నవర్గాలకు స్వాతంత్ర్యం అందించిన అహింసా ఉద్యమం అంబేద్కర్. అన్నివర్గాలకు చెందిన ప్రజల మనస్సులలో ప్రధానంగా అణగారిన ప్రజల్లో కూడా దేశం నాది అనే భావన ఉండాలని అంబేద్కర్ భావించారు అందుకే సామాజిక స్వాతంత్ర్యం రావటానికి ఆయన కృషి చేశారని తెలిపారు సామాజిక మార్పుకి ప్రయత్నించే యువతరానికి ఆధ్యాత్మిక ప్రగతి కూడా తోడైతే అద్భుత కార్యశక్తిని నేతృత్వశక్తిని పెంపొందించుకోవచ్చు అని జ్ఞానంతో దేశభక్తిని నింపుకొని ప్రఖర జాతీయతా భావాల్ని కల్గి సమరసతా ఉద్యమాన్ని నడిపిన అంబేద్కర్ ఆధ్యాత్మిక భావ సుసంపన్నుడు అంబేద్కర్ జీవిత ఆదర్శాల సాధన దిశలో యువత ముందుకు అడుగు వేయటం ఒక్కటే ఆయనకు అర్పించే అసలైన నివాళి అన్నారు ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వర్ రావు పోల్సాని సంపత్ రావు కావేటి రాజగోపాల్ వొల్లే తిరుపతి ఈర్ల శంకర్ పొగుల రాజు పూదరి హరీష్ గాదాసి సతీష్ రాజశేఖర్ వినయ్ మధుకర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురంలో అంబేద్కర్ క్రీడా మైదానానికి భూమి పూజ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జన్మదిన జయంతి పురస్కరించుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ క్రీడా మైదానం నామకరణంతో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ ఆదేశాల మేరకు ఆర్ఎస్సీఎల్ యాజమాన్యం సోమవారం లక్ష్మీపురం వీర్లపల్లి 14 డివిజన్ ప్రాంతంలో ఈ ప్రాంత ప్రజలు మార్నింగ్ పూట వాకింగ్ మరియు ఓపెన్ జిమ్ ఈ ప్రాంత యువకులు మరియు పిల్లలు ఆడుకోవడానికి (గ్రౌండ్) క్రీడా మైదానం లేదని తెలియజేయడంతో వారు క్రీడ మైదానం నిర్మించడానికి జెసిబి మరియు ఫ్రెంట్ బ్లేడు తో క్రీడా మైదానం నిర్మించడానికి కుక్కిర శ్రీనివాస్ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కుక్కిరాల శీను మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు ఇక్కడ క్రీడ మైదానం కావాలని వినతి పత్రం ఇవ్వడంతో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ సానుకూలంగా స్పందించి ఆర్ ఎఫ్ సి ఎల్ యజమానితో మాట్లాడి ఈ ఒక క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని సూచించడం వాళ్లనే ఇది సాధ్యమైందని, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ ఆర్ఎస్ఎల్ యాజమాన్యానికి 14వ డివిజన్ ప్రజలందరూ కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుల సతీష్, బోర్ల శ్రీనివాస్, కన్నూరు శంకర్ మహమ్మద్ గౌస్, కొత్తపెల్లి రాజు, సొల్లు కుమార్, చంద్రగిరి మల్లేశం లింగయ్య, పిట్టల రమేష్ శ్రీనివాస్ బొడ్డుపల్లి నాగరాజు డీలర్ రాజేశం పెనుకొండ వెంకటేష్ అక్బర్, చిలుముల కుమారస్వామి మరికొందరు డివిజన్ నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ లో భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శి పుల్లూరి మహేందర్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 జయంతిని స్థానిక ఎఫ్సిఐ ఎక్స్ రోడ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ కాంటెస్ట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచ లో నే గొప్ప మేధావిగా భారత అత్యున్నతమైనటువంటి రాజ్యాంగ నిరచించినటువంటి గొప్ప వ్యక్తి అలాంటి గొప్ప వ్యక్తి ఏ ఒక మతానికో కులానికో పరిమితం కాకుండా దేశ ప్రజలందరూ ప్రపంచంలోని వివిధ దేశాలు కూడా ఆయన యొక్క ఆలోచన విధాలను కొనియాడుతూ వారి యొక్క ఆలోచనలు ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందులో భాగంగానే మన భారత ప్రధాని మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఆయన స్మృతి చిహ్నాలు అయినటువంటి ఐదు ప్రత్యేక ప్రదేశాలను పాంచుదాం పేరిట ప్రత్యేక ప్రదర్శన తీర్థాలుగా వారి యొక్క పుట్టినరోజు అయినటువంటి ఏప్రిల్ 14న సెలవు దినంగా ప్రకటించినటువంటి ఘనత మోడీ ది అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు క్యాతము వెంకటరమణ భారతీయ జనతా పార్టీ పెద్దపెల్లి పార్లమెంట్ కోక్ కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గోగుల రవీందర్ రెడ్డి దళిత మూర్చ మాజీ జిల్లా కార్యదర్శి జూల విజయ్ బీజేవైఎం మాజీ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి చిలుముల సాగర్ బుంగ మహేష్ అందిరాజ్ కుమార్ అజయ్ కుమార్ అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొని ఘనంగా వారికి నివాళులర్పించడం జరిగింది

## భారతరత్న,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు సిఐటియు ఘన నివాళి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఎఫ్సిఐ కార్నర్, జ్యోతినగర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సిఐటియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి,ఏరియా కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి, జిల్లా కోశాధికారి ఎం రామాచారి మాట్లాడుతూ 77 ఏండ్ల స్వాతంత్రానంతరం కూడా అనేక పరిశ్రమల్లో, విద్యాలయాల్లో, పని ప్రదేశాలలో చాప కింద నీరులా కుల వివక్షత కొనసాగుతుంది. కుల దురహంకార హత్యలు జరుగుతున్నాయి. మతోన్మాద బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీ పట్ల వివక్షతలు, దాడులు పెరిగిపోయాయి. భారత రాజ్యాంగం మీద దాడి పెరిగిపోయింది. రాజ్యాంగ హక్కులపై దాడి జరుగుతోంది. కార్మిక హక్కులు కాలరాయపడడానికి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చింది. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం స్థానంలో మనుధర్మాన్ని మరో రీతిలో అమలు చేసే కుట్ర పన్నుతుంది. కాబట్టి వీటికి వ్యతిరేకంగా పోరాటాలు చేయడం ద్వారానే అంబేద్కర్ కి నిజమైన నివాళులు అర్పించిన వారమౌతామని, అందుకు అందరూ చిత్తశుద్ధితో పనిచేసి వివక్షతలు, అసమానతలు లేని సమాజాన్ని స్థాపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, జిల్లా కోశాధికారి ఎం రామాచారి, ఏరియా కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి, సిఐటియు ఏరియా కమిటీ నాయకులు అక్కపాక శంకర్, ఏం సాంబయ్య, లింగయ్య తదితరులు పాల్గొని అంబేద్కర్ గారికి నివాళులర్పించారు.

## రామగుండం కమిషనరేట్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకోని కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషిని మరువలేనిదని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ గారి జీవితం నుండి ప్రేరణ పొంది, రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం, స్వేచ్ఛ మరియు సోదరభావం యొక్క విలువలను నిలబెట్టడానికి వారిని ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోవాలని, అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల కోసం జీవితకాలం పోరాడిన దార్శనికుడు అంబేద్కర్ గారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి,సిసి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 14 అక్షరం న్యూస్ ::**



రామగిరి మండలంలోని పలు బాధిత కుటుంబాలను సోమవారం ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించారు మండలం లోని నాగేపల్లి గ్రామంలోని గొల్లపల్లి రాయమల్లు సతీమణి రమాదేవి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అలాగే రత్నాపూర్ గ్రామ పంచాయతీ లోని రాంనగర్ లో..ఆటో యూనియన్ నాయకులు ఎండీ యాసిన్ తండ్రి అబ్బాసలి (80) సోమవారం తెల్లవారు జామున ఆకస్మికంగా చనిపోయారు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెసు అధ్యక్షులు తోట్లతిరుపతి యాదవ్, మండల కాంగ్రెసు అధ్యక్షులు రోడ్డ బాపన్న, జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య. రామగిరి మండల కాంగ్రెసు పార్టీ నాయకులు ముస్త్యాల శ్రీనివాస్ వనం రాంచందర్ రావు, బర్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, బుచ్చిబాబు, సీనియర్ నాయకులు అరెల్లి కొమురయ్య, ఏల్లె రా%శీ%మూర్తి, వేగోలపు శ్రీనివాస్, చిందం మహేష్, సిఎంసి టౌన్ ప్రెసిడెంట్ కాట%శీ% సత్యం, గొర్రె నరేష్, కొలిపాక సారయ్య, మైదం వరప్రసాద్, దాసరి శివ, ఉడుత శంకర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు పబ్బతి రాధారెడ్డి కొరకొప్పుల నీరజ, కెక్కర్ల స్వరూప తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి

**హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొండల రాజేందర్ కుమార్– ఆధ్వర్యంలో జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



–హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా వ్యవస్థాపకులు నేషనల్ చైర్మన్ డాక్టర్ చెన్నుపాటి శ్రీకాంత్ , నేషనల్ జనరల్ సెక్రెటరీ మాదాసు చారేంద్ర అడిషనల్ జనరల్ సెక్రెటరీ నగేష్ ఆదేశాల మేరకు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కొండల రాజేందర్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా రామగుండం మండల కేంద్రంలో, అంతర్గా%శీ% మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలు నిర్వహించారు.రామగుండం రైల్వే స్టేషన్ నందు మరియు ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ కార్యాలయం లోని అంబేద్కర్ విగ్రహానికి చిత్ర పటానికి పూలమాల లు వేయడం జరిగింది. ఈ సందర్భంగాకొండల రాజేందర్ కుమార్ మాట్లడుతూ, డా.బాబాసాహెబ్ అంబేద్కర్ యువతరానికి చక్కని జీవన ఆదర్శాలను చూపించారనటంలో అతిశయోక్తి ఎంత మాత్రం లేదు, లక్ష్యసాధనలో అలుపెరగకుండా, ఏటికి ఎదురీదిన ధీశాలి అంబేద్కర్. ఆయన త్యాగమయ, కర్మమయ, తపోమయ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుంటే, ప్రతిఒక్క యువతీ, యువకుడు తమ జీవితంలో తప్పకుండా విజయం సాధిస్తారని చెప్పవచ్చును.అంబేద్కర్ వ్యక్తిత్వంలోని ప్రధాన గుణం దేశభక్తి, పుట్టిన దేశాన్ని తల్లిగా భావిస్తూ, ఇక్కడి అందరిని సోదరులుగా చూడగల్గటం కూడా దేశభక్తి. అలా అణచివేయబడిన దీనుల్ని సామాజిక బానిసత్వం నుండి విముక్తి చేయటానికి పోరాటం చేసిన అంబేద్కర్ కూడా దేశభక్తుల్లోకెల్లా దేశభక్తుడు.రాజకీయ స్వాతంత్ర్యం మాత్రమే చాలదు, అన్నివర్గాలకు చెందిన ప్రజల మనస్సులలో, ప్రధానంగా అణగారిన ప్రజల్లో కూడా దేశం నాది అనే భావన ఉండాలని అంబేద్కర్ భావించారు. అందుకే సామాజిక స్వాతంత్ర్యం రావటానికి ఆయన కృషి చేశాడు. కరువులు, భయంకర రోగాలు వచ్చినపుడు భారతీయుల పట్ల ఆంగ్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుని నిరసిస్తూ, "బ్రిటిషు ప్రభుత్వం ఉన్నంతకాలం పరిస్థితులు చక్కబడవు, స్వరాజ్యమే లక్ష్యంగా ముందుకు సాగాలి" అని చెప్పటం,మతం మారే సమయంలో దేశ హితానికి ప్రాధాన్యమివ్వటం, రాజ్యాంగ సభలో భారతదేశ చరిత్రని ప్రస్తావిస్తూ చేసిన ఉపన్యాసం వంటివన్నీ అంబేద్కర్ దేశభక్తికి కొన్ని ఉదాహరణలు మాత్రమే.అంబేద్కర్లో ఉన్న దేశభక్తిని నేటి యువతరం కొంతైనా అలవర్చుకుంటే దేశ పునర్నిర్మాణం త్వరితగతిన సాధ్యం అవుతుంది. అంబేద్కర్ సమానత్వ సాధన కొరకు నిర్వహించిన ఉద్యమాలు అనేకం. .కానీ ఒక్క రక్తపు బొట్టు కూడా రాలకుండా, నిమ్నవర్గాలకు స్వాతంత్ర్యం అందించిన "అహింసా ఉద్యమం" అంబేద్కర్. అన్నివర్గాలకు చెందిన ప్రజల మనస్సులలో, ప్రధానంగా అణగారిన ప్రజల్లో కూడా దేశం నాది అనే భావన ఉండాలని అంబేద్కర్ భావించారు. అందుకే సామాజిక స్వాతంత్ర్యం రావటానికి ఆయన కృషి చేశారు. సామాజిక మార్పుకి ప్రయత్నించే యువతరానికి ఆధ్యాత్మిక ప్రగతి కూడా తోడైతే అద్భుత కార్యశక్తిని, నేతృత్వశక్తిని పెంపొందించుకోవచ్చు. జ్ఞానంతో దేశభక్తిని నింపుకొని, ప్రఖర జాతీయతా భావాల్ని కల్గి, సమరసతా ఉద్యమాన్ని నడిపిన అంబేద్కర్ ఆధ్యాత్మిక భావ సుసంపన్నుడు. అంబేద్కర్ జీవిత ఆదర్శాల సాధన దిశలో యువత ముందుకు అడుగు వేయటం ఒక్కటే ఆయనకు అర్పించే అసలైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలోహ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొండల రాజేందర్ కుమార్ గారితో పాటు భోగి లింగమూర్తి పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్,చంద్రకాంత్ జాయింట్ సెక్రెటరీ,జగతి శాంతమ్మ ఉమెన్ బోర్డ్ వెల్ఫేర్ సెక్రెటరీ,ఉప్పరి లచ్చన్న డిస్టిక్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, ఉదయ్ కుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, అబ్దుల్ సలీం పాషా పెద్దపల్లి జిల్లా యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్, మారేపల్లి రమేష్, కొమ్ము రమేష్, ఆరే లక్ష్మి, మేకల సరోజ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ కృషి**
**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు**
**అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే**



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 14 అక్షరం న్యూస్**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద మరియు పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలో అంబేద్కర్ విగ్రహాలకు వివిధ సంఘాల నాయకులతో మరియు ప్రజాప్రతినిధులతో కలిసి పూలమాల వేసి ఎమ్మెల్యే విజయరమణరావు నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా కులాంతర వివాహాలు చేసుకున్న 9 మంది జంటలకు రూ. 22.5 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందించారు అనంతరం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు మాట్లాడుతూ భారత పౌరుల రక్షణ కోసం బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కాంగ్రెస్ ముందుంటుందని అన్నారు ఇందులో భాగంగా రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా రాజ్యాంగ పరిరక్షణకు పాదయాత్రలు చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు పేర్కొన్నారు ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు ఎస్సీ రిజర్వేషన్లు అమలుకు జీఓ జారీ చేసిన రాష్ట్రం దేశంలోనే తెలంగాణ మొదటిదని చెప్పారు ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు పెద్దపల్లి బస్ స్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం ఉన్న చౌరస్తాను మరింతగా అభివృద్ధి చేసి దానికి అంబేద్కర్ చౌరస్తాగా నామకరణం చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప మినూపాల ప్రకాష్ రావు మరియు మాజీ సర్పంచులు ఉపసర్పంచులు వివిధ సంఘాలకు చెందిన నాయకులు అధికారులు మాజీ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు అంబేద్కర్ వాదులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 134వ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

# ఘనంగా నిర్వహించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు..

**హక్కుల ప్రధాత, కుల నిర్మూలన ప్రబోధ యోధుడు బాబాసాహెబ్ అంబేద్కర్ దారిలో నడవాలి" - కలెక్టర్ జితేష్.వి.పాటిల్.**

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 14 / అక్షరం న్యూస్ –:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ లో బాబాసాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. జయంతివేడుకలకు మారపాక రమేష్ కన్వీనర్ గా వ్యవహరించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ పాల్గొని మాట్లాడుతూ %–%"బాబాసాహెబ్ అంబేద్కర్ హక్కులు లేని సమాజంలో హక్కులు కల్పించిన మహాత్ముడు అని ఆయన దారి అనుసరించాలంటే బిడ్డల చదువు కోసం పోరాడాలి. మనందరం సమానత్వంతో, గౌరవంగా బ్రతకడానికి ఆయన రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారు. ప్రతి పౌరుడు ఆయన స్ఫూర్తిని తీసుకుని ముందుకు సాగాలి,"అని పేర్కొన్నారు. ఇక కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ మాట్లాడుతూ %–%"బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు నిజమైన మార్గదర్శకాలు అని ఆయన కోసం మాట్లాడాలంటే విద్య కోసం మాట్లాడాలి. అంబేద్కర్ ఆలోచనలు, మాటలు నాకు దారి చూపాయి అని నేడు నేను ఈ పదవిలో ఉండగలిగిన దానికి కారణం ఆయన చూపిన మార్గమే" అని పేర్కొన్నారు. అతిథిగా హాజరైన కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ బావితరాలకు మార్గదర్శకుడైన అంబేద్కర్ ఆశయాల సాధనకోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని, ఆయన ఆశయాలకు అనుగుణగా కుల వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వాలపై పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ జాయింట్ కలెక్టర్ విద్యా చందన, ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య,అంబేద్కర్ జయంతి కన్వీనర్ లిమారపాక రమేష్ కుమార్, జే.బీ.శౌరి, మద్దెల శివకుమార్, కూసపాటి శ్రీనివాస్, న్యాయవాది యెర్రా కామేష్, మంద హనుమంతులి తదితరులు పాల్గొన్నారు..




## ఆధునిక భారత నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ : యంఏ. రజాక్..

**అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..**

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 14 / అక్షరం న్యూస్ –::**

బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను అహలే సున్నత్వల్ జామాత్ (ఏ.యస్.జే) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం పట్టణంలోని ప్రకాష్ నగర్ లో గల జిల్లా కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు మహమ్మద్ కరీం ఖాద్రీ అధ్యక్షతన జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఏ.యస్.జే చైర్మన్ యం.ఏ.రజాక్ ముఖ్య అతిథిగా హాజరై బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చైర్మన్ రజాక్ ప్రసంగిస్తు బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలనే ఈ దేశం లో ప్రజలందరికీ సమానత్వం వచ్చిందని, నేడు దేశాన్ని పాలిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా, రాజ్యాంగ విరుద్ధంగా మైనార్టీలను ఈ దేశం లో రెండవ శ్రేణి పౌరులుగా చూపించే కుట్ర లో భాగంగానే వక్ఫ్ సవరణ బిల్లు ను రాజ్యాంగానికి విరుద్ధంగా సవరించిందని, బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం చట్టలను చేస్తుందని మండిపడ్డారు. బాబా సాహెబ్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ఎంతటి పోరాటానికైన సిద్ధం గా ఉన్నామని రజాక్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కరీం ఖాద్రీ, ఉపాధ్యక్షులు మహమ్మద్ గౌస్ మోహినుద్దీన్, ప్రధాన కార్యదర్శి షేక్ యఖుబ్ ఖాద్రీ, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అన్వర్ పాషా, మహమ్మద్ హుస్సేన్ ఖాన్, జిల్లా ట్రేజరర్ సయ్యద్ యఖుబ్ ఉద్దీన్, సెక్రటరీ జనరల్ మహమ్మద్ అలీం ఉద్దీన్, యూత్ వింగ్ అధ్యక్షుడు షేక్ నయీమ్, మహమ్మద్ ఉస్మాన్, అడ్వకేట్ మహమ్మద్ సాదిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## భారతదేశ ఔనత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు అంబేద్కర్..

- **అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారమే వ్యవస్థలు, హక్కులు అమలు..**
- **అన్నారుగూడెం అంబేద్కర్ జయంతి వేడుకల్లో తల్లాడ ఎస్సై కొండలరావు..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14/ తల్లాడ (అక్షరంన్యూస్)

భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. కొండలరావు అన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో అంబేద్కర్ యువజన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం పెద్దదని, ఆ రాజ్యాంగం ప్రకారమే వ్యవస్థలన్నీ నడుస్తున్నాయని గుర్తు చేశారు. ఎంతో ముందుచూపుతో ఆలోచించి ఆనాడే రాజ్యాంగాన్ని రచించారని పేర్కొన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్సైతో పాటు సెక్రెటరీ వెంకటేశ్వరావును శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, ముఠామేస్త్రి గొడ్ల కిసింది, గొడ్ల వెంకటరత్నం, ఇసనపల్లి శ్రీను, కృష్ణార్జునరావు, ఏ ఆర్ కానిస్టేబుల్ గొడ్ల సురేష్, కొత్తగూడెం బ్యాంక్ మేనేజర్ గొడ్ల మల్లయ్య, కొత్తపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న డా:బి ఆర్ అంబేడ్కర్ 134 వ జయంతి వేడుకలు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 /తల్లాడ (అక్షరంన్యూస్)

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తల్లాడ మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు చల్లా నాగులు ఆధ్వర్యంలో తల్లాడ పాభుత్వ పాఠశాల బైట ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి పాలాభిషేకం చేశారు . చల్లా నాగులు మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత విధానం ప్రతి విద్యార్థికి ఒక స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది సమానత్వం, సమాజంలోని ప్రతి వ్యక్తికి గౌరవం, విద్య, మరియు హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిది.అంబేద్కర్ జయంతిని జ్ఞాపకంగా చేసుకుంటూ, మనమంతా సమానత్వాన్ని పాటించాలి, ఇతరుల హక్కులను గౌరవించాలి, మరియు భారతదేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు ఉద్దగిరి రామారావు మండల ఉపాధ్యక్షురాలు నన్నపునేని శారదా మండల కార్యదర్శి రాయల రమేష్ దళిత మోర్చా అధ్యక్షులు గొల్లమందల నరేష్, వేము అశోక్ మండల ఉపాధ్యక్షులు సంగీతం సాయచంద్ పార్టీ సీనిర్ నాయకులు పులి వెంకటేశ్వర్లు నాగేశ్వరావు దుప్పటి రంగరాజు మర్సకట్ల బాబురావు చల్లా రాము తల్లాడ దళిత నాయకులు పగిడిపల్లి ఆదాము అద్దంకి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబా సాహెబ్ అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలు...



సంగారెడ్డి / అందోల్ / ఏప్రిల్ 14 /అక్షరం న్యూస్ - : రాయికోడ్ గ్రామ పంచాయతీ కార్యాలయం లో బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి శివ శంకర్ మాట్లాడుతూ వంద సంవత్సరాల క్రిందటే ఒక అద్భుతమైన దూరదృష్టితో సమ సమాజాన్ని నిర్మించిన గొప్ప దార్శనికుడు బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. వారి ఆధ్వర్యంలోనే బడుగు బలహీన వర్గాలు, దళితులు, సమాజానికి దూరంగా ఉన్న ప్రతి జాతికి మేలు కలిగిందని ఈ సందర్భంలో గుర్తు చేశారు. అంబేద్కర్ ఒక కులానికో, ఒక జాతికో, ఒక వర్గానికో చెందిన వ్యక్తి కాదని... మొత్తం భారతదేశానికి చెందిన వ్యక్తి అని, ఆయన ఒక అద్భుత శక్తి అని అన్నారు. ఆయన జయంతి సందర్భంగా వారిని గుర్తు చేసుకోవడం ఒక గొప్ప కార్యంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివశంకర్, మక్సూద్, జోషి సంజీవ్ పంతులు, బాలమ్మోళ్ల తుకారాం, సత్తయ్య, నదరి లక్ష్మయ్య, ఎల్లప్ప, ఇట్టే శివకుమార్,శివకుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్ట ర్ల పట్టివేత



ఎస్ ఐ: బొజ్జ మహేష్

కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ఏప్రిల్ 14/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధి లోని పోసానిపల్లి శివారులో గలవాగు నుం చి గత కొన్ని రోజులుగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు ఆదివారం రాత్రి 12 గం టలసమయంలో అక్రమంగా ఇసుక తరలి స్తున్నారన్న పక్కా సమాచారంమేరకు పోలీ సులు నిఘా పెట్టి లక్ష్మాపూర్ గ్రామానికి చెం దిన మార్గం రామ్ జీ అడవిలింగాల్ గ్రామా నికి చెందినఆదిల్ ల ట్రాక్టర్లను పట్టుకున్నా రు ఎటువంటి అనుమతి లేకుండా ఇసుక ను తరలిస్తున్నందున ట్రాక్టర్లను సీజ్ చేసి కే సునమోదుచేసిపోలీస్ స్టేషన్ కు తరలించి నట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు మండ లంలో ఎటువంటి అనుమతి లేకుండా అక్ర మంగాఇసుకనుతరలిస్తే చట్టపరంగా చర్య లుతీసుకుంటామని ఆయనహెచ్చరించారు.

# నాణ్యమైన దంత సంరక్షణ సేవలు ప్రజలకు అందించాలి





### మాజీ ఎంపీ నామ లక్ష్మీ డెంటల్ కేర్ హాస్పిటల్ ప్రారంభించిన మాజీ ఎంపీ నామ

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)

బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మానవతా దృక్పథానికి చిరునామా గా నిలిచే ఘటన ఇది. దశాబ్దకాలం క్రితం స్వర్గీయ చిత్తారి శ్రీ హరి అమ్మాయి అఖిల భవిష్యత్తు కోసం మాజీ ఎంపీ నామ చేసిన సహాయం నేడు ఒక గొప్ప విజయానికీ మార్గం వేసింది. అప్పట్లో ఆ అమ్మాయిని డాక్టర్ చదివించాలన్న వారి నాన్న శ్రీహరి కోరిక, ఆయన కాలం చేసిన తర్వాత ఆయన కలను నెరవేర్చేందుకు ఆ అమ్మాయి చదువు ఖర్చులను నామ భరించారు. ఆమె బిడిఎస్ పూర్తిచేసే వరకు అండగా నిలిచారు. ఈ రోజు ఆమె ఒక డెంటల్ డాక్టర్గా, తన సొంతంగా తన భర్త డాక్టర్ రవి శంకర్ తో కలిసి ఖమ్మం కార్పొరేషన్ ఆదిత్య థియేటర్ రోడ్ లో లక్ష్మీ డెంటల్ కేర్ దంత వైద్యశాల స్థాపించగా, ఆ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం తో కలసి సోమవారం నాడు హాస్పిటల్ ప్రారంభోత్సవం చేశారు. హాస్పిటల్ నిర్వాహకులు నాణ్యమైన దంత సంరక్షణ సేవలు ప్రజలకు అందించాలని నామ సూచించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధులుగా గౌరవ అతిధి గోసుల వీరాస్వామి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కర్నాటి క్రిష్ణ, కార్పొరేటర్లు దాదే అమృత, పల్లా రోజ్ లీనా, ఎస్.కె మక్బుల్ హాజరైనారు. డాక్టర్ అఖిల మాతృమూర్తి ఇందుమతి తన భర్త ఆశయాలకు అనుగుణంగా వారి అమ్మాయి చదువుకు సహకరించిన మాజీ ఎంపీ నామ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటన యువతకు స్ఫూర్తిదాయకం. నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ స్థాపించిన నాటి నుండి ఎంతో మంది నిరుపేద పిల్లలకు నామ సహాయం ఒక దిక్సూచి. విద్య ద్వారా మార్పు సాధ్యమవుతుందన్న నామ నమ్మకానికి ఇది ఒక ప్రత్యక్ష ఉదాహరణ. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, బెల్లం వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ వరప్రసాద్, మోరంపూడి ప్రసాదరావు, మొండితోక జయకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, బాణాల వెంకటేశ్వర్లు, వీరాస్వామి, మాధవి, అప్పారావు, పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి రక్షణలో వనజీవి రామయ్య పాత్ర చిరస్మరణీయం - మాజీ ఎంపీ నామ

### వనజీవి రామయ్య కుటుంబానికి నామ పరామర్శ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)

పర్యావరణ పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన పద్మశ్రీ వనజీవి రామయ్య గత శనివారం పరమపదించిన విషయం విధితమే. ఈ సందర్భంగా సోమవారం నాడు బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వనజీవి స్వగ్రామం ఖమ్మం రూరల్ మండలం, రెడ్డిపల్లి గ్రామానికి వెళ్లి వారి భార్య జానమ్మ, కుటుంబ సభ్యులను నామ పరామర్శించి ధైర్యం గా ఉండాలని ఓదార్చారు. రామయ్య గారి సేవలు అపూర్వమైనవని, ప్రకృతి రక్షణలో ఆయన పాత్ర చిరస్మరణీయమని నామ గారు పేర్కొన్నారు. వనజీవి గారి ఆశయాలను కొనసాగించేలా ప్రభుత్వం, సమాజం కలసి ముందడుగు వేయాలని ఆయన ఆకాంక్షించారు. రామయ్య గారి జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. నామ వెంట స్థానిక నాయకులు, సన్నిహితులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వనజీవి రామయ్య గారి సేవలు స్మరించుకున్నారు.

### పలు కుటుంబాలకు నామ, సండ్ర పరామర్శ

ఖమ్మం కార్పొరేషన్ శ్రీరామ్ హిల్స్ వాస్తవ్యులు సాయి వీడియోస్ అధినేత పాటిబండ్ల ప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడినారు. ఇట్టి విషయం తెలిసిన నామ వారి స్వగృహానికి వెళ్లి ప్రసాద్ ను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రసాద్ ను పరామర్శించిన వారిలో శ్రీరామ్ హిల్స్ ప్రెసిడెంట్ మనోహర్, కార్యదర్శి రాజేష్, సుజాత రెడ్డి, నంజాల పుల్లయ్య, అప్పారావు, అడపా రామనరసయ్య, వెంకటేశ్వర రావు, తూము ప్రసాద్ ఉన్నారు. ఆ తర్వాత ఇటీవల మృతి చెందిన ఖమ్మం జిల్లా సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు ఖమ్మం కార్పొరేషన్ శ్రీనివాస్ నగర్ వాస్తవ్యులు యర్రా శ్రీకాంత్ స్వగృహానికి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ చిత్ర పటానికి పూలు వేసి నామ నివాళ్ళు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీకాంత్ మంచి మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సంతాపం సానుభూతి తెలిపారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం, పొన్నేకల్ గ్రామం లో గొడవర్తి గౌరమ్మ పెద్ద కర్మ కు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, నామ సోదరుడు నామ కృష్ణయ్య తో కలిసి హాజరై గౌరమ్మ చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా భర్త గొడవర్తి రామారావు, కుమారులు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు ల తో పాటుగా కుటుంబ సభ్యులను పరామర్శించి గౌరమ్మ మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గొడవర్తి రామారావును ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



ఈ కార్యక్రమాల్లో తాళ్లూరి జీవన్ కుమార్, ఖమ్మం రూరల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ యండవల్లి వరప్రసాద్, నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, మొండితోక జైకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, వేముల వీరయ్య, ఇంటూరి శేఖర్, మల్లీడి వెంకన్న, కొండబాల వెంకన్న, బాణాల వెంకటేశ్వర్లు, బాలకృష్ణ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు తాళ్లూరు శ్రీనివాస్ చౌదరి, యర్రా రమేష్, రంజిత్, వజనపల్లి శ్రీనివాస్, పద్మనాభల వెంకన్న, కొడగంటి ఆంజనేయులు, కోలేటి నవీన్, సీతయ్య, సొసైటీ చైర్మన్ జర్పు ల లక్ష్మణ్, శీలం రవి, మేకల ఉదయ్, అకినేపల్లి వెంకన్న, సీతయ్య, పల్లెగూడెం పార్టీ గ్రామ అధ్యక్షుడు జడపుల వెంకటేష్, ఉపాధ్యక్షుడు దండగల యల్లయ్య, రెడ్డిపల్లి గ్రామ నాయకులు పల్లపు లక్ష్మయ్య, ఆలకుంట వెంకటేష్, పల్లపు రాము, పల్లపు య, ఎత్తరి రమణయ్య, వల్లపు రాము, దుంప బాబు,చెరుకుపల్లి నవీన్, నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కుర్నవల్లి కూలిపోయిన రైస్ మిల్..

- **తల్లాడ మండలంలో తడిసిన ధాన్యాన్ని చూపిస్తున్న రైతులు..**
- **హగాలివాన, బీభత్సం..**
- **రైతులకు తీవ్ర నష్టం..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14/తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలో ఆదివారం రాత్రి గాలివాన, బీభత్సం సృష్టించాయి గాలి దుమారానికి తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలో రైతుల సౌకర్యార్థం నాబార్డ్ నిధులు దాదాపు 2 కోట్లతో నిర్మిస్తున్న రైస్ మిల్ కూలిపోయింది. గాలి బీభత్సానికి మంగాపురం రోడ్డులో చెట్లు విరిగి విద్యుత్ తీగలపై పడటంతో కరెంటు పోల్స్ విరిగిపోయాయి. విద్యుత్ అంతరాయం ఏర్పడి ప్రజల ఇబ్బందులు పడ్డారు. గొల్లగూడెం, కుర్నవల్లి గ్రామాల్లో గాలి దుమారానికి రెండు రేకులు షెడ్లు కూలిపోయాయి. మండలంలో పలుచోట్ల కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసిపోయి రైతు ఇబ్బందులు పడ్డారు. గాలి దుమారానికి మామిడి కాయలు నేల రాలిపోయి మామిడి రైతులకు తీరని నష్టం మిగిల్చింది.








## అణగారిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్..

- జీఎస్టి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు
- క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళులు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 /వైరా (అక్షరంన్యూస్ )

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పాత బస్టాండ్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం జీఎస్టి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం కోసం బడుగు బలహీన వర్గాల మహిళల సాధికారతకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు దీర్ఘ దృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి దార్శని కతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారని స్మరించారుప్రజల హక్కుల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శమని ఆయన ఆశయాలను సహకారం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని శ్యాంబాబు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్ రావు మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ సభ్యులు చెరుకూరి శ్రీనివాసరావు ఏడు నూతల బుచ్చి రామారావు పులి కృష్ణార్జునరావ్ ఏపూరి రాజారావు  ఉండ్రు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ  ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 /తల్లాడ (అక్షరంన్యూస్ )

తల్లాడ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంనందు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్  జయంతి వేడుకలను నిర్వహించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబా సాహెబ్ అంబేద్కర్  గురించి మాట్లాడుతూ..అంబేద్కర్  రాసిన రాజ్యాంగం మన దేశానికి ఒక దిశా నిర్దేశం అయిందన్నారు. ఆయన కలల కన్నా సమాజాన్ని నిర్మించడమే మనందరి లక్ష్యమని బానిస బతుకుల విముక్తి కోసం దేశాలల్లో తిరిగి శాస్త్రాలను చదివి మానవత్వపు విలువలను పెంచేలా మత తత్వానికి హద్దులు చెరిపేలా రాజ్యాంగ రచనతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అని దేశానికి అంబేద్కర్  దిక్సూచి అని భారతదేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అలాగే న్యాయం, సమానత్వం ,స్వేచ్ఛ హక్కుల పరిరక్షణ కోసం అంబేద్కర్  రాసిన రాజ్యాంగం దేశ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘాల వారు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుడు..

**అన్నారుగూడెం సెక్రటరీ వెంకటేశ్వర్లు..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 /తల్లాడ (అక్షరంన్యూస్)

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుడని అన్నారుగూడెం గ్రామ సెక్రెటరీ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతిని స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గొడ్ల బాబురావు, కొత్తపల్లి విజయ్, విసన్నపల్లి శ్రీను, గొడ్ల మల్లయ్య, పంచాయతీ సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళిఅర్పించిన జర్నలిస్టులు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 /వైరా (అక్షరంన్యూస్)

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వైరాలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సోమవారం పలువురు జర్నలిస్టులు పూలమాల ఏసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సూతకాని ప్రేమ్ చంద్ ,పులికృష్ణార్జునరావు, ఏపూరి రాజారావు,అదురి ప్రేమ్, ఆది శ్రీకాంత్, సత్తెనపల్లి లక్ష్మాచారి ,మహేష్ మరియు దేవి డ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్...






- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు అంబేద్కర్..
- ఈర్లపూడిలో డా. బీఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరించి, పూలమాలతో నివాళులర్పించిన మంత్రి

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్  14 (అక్షరంన్యూస్)

అన్ని సమానత్వ నియమాన్ని అనుసరించడం ద్వారా భారత సమాజాన్ని పునర్నిర్మించాలని, నవ భారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు, సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.  సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని మంత్రి, రఘునాధపాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన డా. బిఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, అంబేద్కర్ సామాజిక సంస్కర్త, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడని కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాలపై సామాజిక, కుల వివక్షను అంతం చేయడానికి నిరంతరం కృషి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారు.

భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా, ఆ మహానుభావుడు ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అన్ని వర్గాల సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని గుర్తుచేశారు.

1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బీఆర్ అంబేద్కర్ దేశానికి తొలి న్యాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, తన పదవీకాలంలో సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. మన దేశంలోని అణగారిన వర్గాల ప్రజలకు విద్య యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం, వారి ఆర్థిక స్థితిని పెంచడం. భారతదేశం నుంచి కుల వ్యవస్థను నిర్మూలించడానికి "విద్య - ఉద్యమించు - సంఘటితం" అనే నినాదంతో ఆయన ఒక సామాజిక ఉద్యమాన్ని కూడా నడిపించారని తెలిపారు.  అందరు మానవుల సమానత్వ నియమాన్ని అనుసరించడం ద్వారా భారత సమాజాన్ని పునర్నిర్మించాలని ఆయన కోరుకున్నారని తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అట్టడుగు వర్గాలకు అవకాశాల కోసం అంబేద్కర్ పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రాజీవ్ యువ శక్తి పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శమని, ఆయన ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రను మంత్రి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటి చైర్మన్ హనుమంత రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు నామ, సండ్ర, కందాళ నివాళులు

- అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం..
- అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ పదేళ్ల  పాలన అందించారు..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని బీ.ఆర్.యస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. భారత రాజ్యంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం నాడు ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయం లో అలానే జడ్పీ సెంటర్ నందు మరియు నాయుడు పేట లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో  మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, కొండబాల కోటేశ్వరరావులతో కలిసి నామ పాల్గొన్నారు.  ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందన్నారు. కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కొత్తగా నిర్మించిన సచివాలయానికి బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం తో పాటుగా 125 అడుగులతో ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలను బిఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల పాలనలో కేసీఆర్ నిజం చేసి చూపించారని అంబేద్కర్ స్ఫూర్తి తో రైతులకు రైతుబంధు సహా దళిత, బీసీ, ఎస్టీ మైనారిటీ వర్గాలకు పలు పథకాలను అందించడం జరిగిందని తెలిపారు. 75 ఏండ్ల స్వతంత్ర భారత దేశంలో మొట్టమొదటిసారిగా దళితబంధు వంటి పలు విప్లవాత్మక పథకాలను అమలులోకి తెచ్చి దళిత  వర్గాలను ప్రగతిపథంలో నడిపించేందుకు చేసిన కృషి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు దేశంలో మరెక్కడాలేని విధంగా అత్యధిక సంఖ్యలో తెలంగాణ రాష్ట్రంలో గురుకుల విద్యాసంస్థలను ఏర్పాటు చేశారని బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో దళిత బహుజన బిడ్డలకు ఉచిత విద్యను అందించి వారిని విద్యాధికులను చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విద్యా ఉపాధి రంగంలో ముందంజలో ఉండేటట్లు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని కేసీఆర్ ఆదేశాల మేరకు 17వ లోక్ సభలో మాట్లాడడం జరిగిందన్నారు.  ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల  బిఆర్ఎస్  పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ముదిగొండ మండల  బిఆర్ఎస్  పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ వర ప్రసాద్, సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ, బిచ్చాల తిరుమలరావు, తాళ్లూరి జీవన్, ముత్యాల వెంకటప్పారావు, తోట రామారావు, మోరంపూడి ప్రసాద్ రావు, బంక మల్లయ్య, కోటి అనంత రాములు,  మొరం పాపారావు, మొండితోక జయకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, జర్పుల లక్ష్మణ్ నాయక్, మద్దెల విజయ్, ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, కోడిరెక్క ఉమాశంకర్, బురాన్, నెమలికొండ వంశీ , నాయకులు మేకల ఉదయ్, పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, కృష్ణ రావు, జమీల్, షారుక్, పేరం వెంకటేశ్వర్లు, ఎస్.కే పాషా, అక్కినేపల్లి వెంకన్న, మట్ట వెంకటేశ్వరరావు, శీలం రవికుమార్, నారపాటి రమేష్, వెంపటి ఉపేందర్, గడ్డి కొప్పుల నాగరాజు, చుంచు నారాయణ, బానోత్ వీరన్న మరియు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధి కోసం జీవితాన్ని త్యాగం చేసిన  మహా వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### పలుచోట్ల అంబేద్కర్ జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్న ముప్వా, రాంరెడ్డి,  మల్లిబాబు యాదవ్,

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలు దేశ వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్న నేపథ్యంలో సోమవారం నాడు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలోని అంబేద్కర్ సెంటర్, రాయ గూడెం బండిపాడు సాతాను గూడెం, పింజరమడుగు గ్రామాలలో ఘనంగా జరిగాయి. పలుచోట్ల జరిగిన ఈ కార్యక్రమాలలో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి చైర్మన్ మువ్వా విజయబాబు, తెలంగాణ రాష్ట్ర అగ్రిటెక్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి , డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, పిఎసిఎస్ చైర్మన్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్  1891 ఏప్రిల్ 14వ తారీఖున అట్టడుగు వర్గాలకు చెందిన నిరుపేద కుటుంబంలో జన్మించి, ఆనాటి బ్రిటిష్ వారు మత ఛాందసుల దుర్మార్గానికి అంటరాని వాడిగా వెలివేసినప్పటికీ దీక్షతో పట్టుదలతో దొంగ చాటుగా ఉండి, రాత్రిపూట వీధిలైట్లలో చదువుకొని, కొంతమంది దాతలు సహకారంతో ఇతర దేశాలకు వెళ్లి ఉన్నత చదువులు చదివి వచ్చి న్యాయవాదిగా, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటం చేయడం జరిగింది. జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని స్వతంత్ర భారతంలో  తొలి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని, తర్వాత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అవకాశం మేరకు మన దేశానికి దిశా నిర్దేశం చేయడానికి రాజ్యాంగాన్ని రచించడానికి అవకాశం వచ్చింది. ఎన్నో రాజకీయ వేదికల



మీద  అట్టడుగు బడుగు బలహీన వర్గాల వారి దుస్థితిని గురించి  అంటరానితనం గురించి అవమానాల గురించి, బలహీన వర్గాల వారి  పై జరుగుతున్న అన్యాయాలను ప్రస్తావనకు తెచ్చి ఒకరకంగా బడుగు బలహీన వర్గాల తరఫున ఒక విప్లవవాదిగా, నిరంతరం కృషి చేసిన మహా వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వక్తలు కొనియాడారు. ఈరోజు బడుగు బలహీన వర్గాల వారు అనుభవించే రిజర్వేషన్లు ఆ మహానుభావుడు పెట్టిన భిక్షాన్ని చెప్పుకోవాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. తాను రచించిన రాజ్యాంగాన్ని అనుసరించి ప్రపంచ దేశాలు కూడా అతని మార్గదర్శకం చేసుకుని రాజ్యాంగాలు తయారు చేయడం జరిగింది. ఈనాడు కొంతమంది రాజకీయ నాయకులు రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేయటం చాలా దుర్మార్గమని ఆరోపించారు. ప్రపంచ మార్గదర్శకుడుగా కూడా ప్రసిద్ధి ఎక్కాడు. అలాంటి వ్యక్తిని స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవల్సిందిగా పిలుపునిచ్చారు.రాజ్యాంగ రచన కమిటీ అధ్యక్షుడు లాంటి పెద్ద అవకాశం కల్పించి, ఈనాటికీ బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతకు పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే కృషి చేస్తుందని  వివరించారు. ఈరోజు నుండి ఎస్సీ వర్గీకరణ జరిపి భారతదేశంలోనే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నదని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గింజల నర్సిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, దొడ్డిగర్ల సుందరం, బానోత్ నరసింహ నాయక్, నీరుడు రమేష్, నీరుడు నరేష్, మోదుగు ఆనందరావు  గుజ్జర్లపూడి రాంబాబు నల్లమోతు లక్ష్మయ్య, మోదుగు ప్రభాకర్ పుచ్చకాయల వెంకటేశ్వర్లు, దుగ్గిన్ని కృష్ణ, దమ్మాలపాటి సత్యం రాకేష్,శీలం పుల్లయ్య, భూక్య నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాద్, గుగులోతు రవి, ఉబ్బని నాగార్జున, య లమద్దినరసింహారావు మామిళ్ల చిన్న నరసయ్య, నాగండ్ల పిచ్చయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య, ఉబ్బని రాము ఉబ్బని ప్రసాదు పరిమిశెట్టి సాంబయ్య, చిన్నబోయిన సత్యం, వీరబాబు, కృష్ణ సత్తి చిట్టిబాబు, గుండ్ల వెంకన్న, బాబు, గోలు,వెంకట నరసయ్య, తురక దాసు తురక రవి మరియు మరియు పింజరమడుగు అంబేద్కర్ విగ్రహ స్థాపక కమిటీ సభ్యులు  తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు..

**అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన వైరా ఏసిపి రెహమాన్....**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14/వైరా (అక్షరంన్యూస్)

వైరా మండల కేంద్రంలో అగ్నిమాపక అధికారి శ్రీనివాసరావు స్థానిక ఏసీపీ రెహమాన్ చేతుల మీదగా అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా అగ్నిప్రమాదాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు అన్నారు.వేసవిలో అగ్నిప్రమాదాలు సంభవించే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని ప్రజలు ప్రమాద నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్థానిక ఏసిపి రెహమాన్, అగ్నిమాపక అధికారి శ్రీనివాసరావు సిబ్బంది వీరభద్రం,సురేష్ కుమార్, నరేష్, కే. వీరభద్రం, గోపాలరావు,ప్రకాష్ రావు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ ఏప్రిల్ 14/ అక్షరం న్యూస్: చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ మార్కె ట్ కమిటీ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి అన్నారు సోమవారం సాయంత్రం మున్సిపల్ ప రిధిలోని గండిమాసానిపేట శివారులో గల ఎదవర్షిప్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన చలి వేంద్రాన్ని ఆయన మాజీ మునిసిపల్ చైర్మ న్ కుడుముల సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడు తూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకువచ్చినఏద వర్షిప్ సెంటర్ నిర్వా హకులు బ్రదర్ శ్రీనివాసాచారి సిస్టర్ హెబ్సి బా చారిలను అభినందించారు చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ప్రజ లు చలివేంద్రాన్నిసద్వినియోగం చేసుకోవా లని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సామేల్ మాజీ ఎంపిటిసి షేక్ స ఖావత్ అలీ తదితరులు పాల్గొన్నారు

## అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకం

**బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు**



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14/ వైరా ( అక్షరంన్యూస్)

భారత రాజ్యంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్బంగా జూలూరుపాడు మండలంలో చంద్రుగొండ రోడ్డు దగ్గర గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహనికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు అర్పించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల్లో ప్రఖ్యాతిగాంచిన గొప్ప గొప్ప యూనివర్సిటీల్లో విద్యను అభ్యసించి విద్యావేత్తగా ఇతర విదేశాల్లో తాను విశాలవంతమైన జీవితం గడుపుతూ, ఎంతో సంపద సంపాదించే అవకాశం ఉన్న ఏ ఒక్క రోజు కూడా అంబేద్కర్ తన జీవితం, సంపద గురించి ఆలోచించలేదు.తాను చదివిన చదువు, తన మేధస్సు, తన ఆలోచనలను అన్నియు కూడా భారతదేశ ఖ్యాతిని పెంచుతూ, భారతీయుల అభ్యున్నతికి ఉపయోగపడాలని అనుకున్నాడు తప్ప, ఏ ఒక్క రోజు కూడా తన ఎదుగుదలను ఆలోచించలేదు.అంబేద్కర్ గారు ఆ రోజు ఆ విధంగా ఆలోచించాడు కాబట్టే ఈ రోజు భారతదేశం అనేది ప్రపంచదేశాల్లో అత్యంత శక్తివంతమైన దేశాల్లో ఒక్కటిగా గుర్తింపు లభించింది.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ 135 వ జయం తి వేడుకలు



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ ఏప్రిల్ 14/ అక్షరంన్యూస్: రాజ్యాంగ నిర్మాత భారతర త్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయం తివేడుకలు ఎల్లారెడ్డిపట్టణ కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి వి విధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు వి ద్యార్థి ఉపాధ్యాయ సంఘాలు బి ఆర్ అం బేద్కర్ సేవలను స్మరించుకుని ఆయన వి గ్రహాలకు చిత్రపటాలకుపూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు కాంగ్రెస్ పార్టీ ఆ ధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్ట ణ కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలువేసి ఘనంగానివాళులు అర్పించా రుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అం బేద్కర్ ఆలోచనలకు ఆశయాలకు అనుగు ణంగా సమసమాజ స్థాపనకు కృషి చేయా ల్సిన అవసరం ఉందన్నారు బి ఆర్ అంబే ద్కర్ భారతదేశ ప్రథమన్యాయశాఖమంత్రి గా రాజ్యాంగ రచన సంఘం అధ్యక్షునిగా చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు సామాజిక న్యాయం సమానత్వ సాధన కో సం ఆయన ఆదర్శాలను అనుసరించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంక ట్ రామ్ రెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ మాజీ జడ్పిటిసిలు షేక్ గయాజుద్దీన్ ఉషా గౌడ్ సామెల్ తిమ్మారెడ్డి మాజీ సర్పం చ్ శ్రీనివాసరెడ్డి మాజీ ఎంపీటీసీ షేక్ సకా వత్ అలీ మాజీ కోఆప్షన్ మెంబర్ రఫీక్ మంచిర్యాల విద్యాసాగర్ తదితరులు కాం గ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొ న్నారు.

# రాజ్యాంగ సభను రాజకీయ సభ చేసేవారికి ఉపాధ్యాయ హొదా అనర్హం..

- పాఠశాల వేదికలో ప్రధాని పై విమర్శలు.. విద్యావ్యవస్థ కు అవమానమే...
- డీఈఓ సమక్షంలో ప్రభుత్వ ధిక్కార వ్యాఖ్యలు .. నిర్వాహకులపై
- బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి ఆగ్రహం.

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఖమ్మం ఎస్ ఎస్ సి స్పాట్ వాల్యుయేషన్ కేంద్రంలో నిర్వహించిన సభలో యుటిఎఫ్ ఉపాధ్యాయుడు నాగమల్లేశ్వరరావు చేసిన వ్యాఖ్యలు, ఉపాధ్యాయ వృత్తి విలువలనే అపహాస్యం చేసిన చర్యగా భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై, ప్రధానమంత్రి పై విమర్శల వర్షం కురిపించడమే కాదు, సాక్షాత్తు పార్లమెంట్ ఆమోదించిన చట్టాలపై బహిరంగంగా తప్పుడు ప్రచారాన్ని సభలో ఉద్ఘాటించడం రాజ్యాంగ విరుద్ధమని, అధికారిక వేదికను రాజకీయ జాతరగా మలచడం అనర్హ చర్యగా ఆయన విమర్శించారు.



**- "అంబేద్కర్ గారిని మరిచి, కక్ష సాధింపు ప్రసంగమా?" బీజేపీ నాయకుడి ప్రశ్న.**

"బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టుకుని నిర్వహించిన సభలో, ఆయన గురించి ఒక్క పదం కూడా మాట్లాడకుండా, కేంద్రంపై ద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం దారుణం. అంబేద్కర్ గారి ఆశయాల్ని అవమానించే విధంగా, ఆయన పేరును రాజకీయ అసహనం కోసం వాడుకోవడం అనైతికం" అని కోటేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఆయన మాట్లాడుతూ %-% "ఉపాధ్యాయ వృత్తి అనేది పౌరులకు మార్గదర్శనం చేసే పవిత్రమైన వృత్తి. అలాంటి స్థానం కలిగి ఉండి, ప్రభుత్వ విధానాలపై అసత్య ప్రచారం చేయడం, విద్యార్థుల ముందే దేశానికి అవమానకరంగా మాట్లాడడం హేయకార్యం. ఇది గీత దాటి మాట్లాడిన చర్య."అన్నారు.

**"డీఈఓ సమక్షంలో జరిగింది ఇదంతా .. మీ చలనం ఎక్కడ?"**

ఈ కార్యక్రమం జిల్లా విద్యాశాఖ అధికారి సమక్షంలో జరిగిందనేది మరింత తీవ్ర ఆందోళనకర విషయం. సభలో నేరుగా ప్రధానమంత్రి పై, కేంద్ర ప్రభుత్వం పై విమర్శలు జరుగుతున్న వేళ, సమన్వయాధికారి పాత్రలో ఉన్న డీఈఓ సైలెంట్ గానే ఉన్నారన్న ఆరోపణలు వస్తుండడం దురదృష్టకరం. కోటేశ్వరరావు ఈ పరిస్థితిని ప్రశ్నిస్తూ, "ఒక ఉపాధ్యాయుడు నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వాన్ని తిడితే, సమక్షంలో ఉన్న అధికారి ఎందుకు స్పందించలేదు? ఇది బాధ్యతారాహిత్యం కాదు మరేంటి?" అని ధ్వజమెత్తారు.

**ప్రభుత్వ ఉద్యోగికి నియమావళి లేదు? %-% పార్లమెంట్ ఆమోదించిన చట్టాలు విమర్శించడమేనా స్వేచ్ఛ?**

నెల్లూరు కోటేశ్వరరావు తీవ్రంగా ప్రశ్నించారు %-% "పబ్లిక్ వేదికపై ఉపాధ్యాయుడొకరు ప్రభుత్వ విధానాలపై తప్పుడు ప్రచారం చేస్తే, దాన్ని అభిప్రాయ స్వేచ్ఛగా ముద్రించాలా? ఓ ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్నవాడు పార్లమెంట్ ఆమోదించిన చట్టాలను ఇలా అసత్యంగా ప్రస్తావించడం ఎంతవరకు సముచితం?" కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు %-% 370 ఆర్టికల్ రద్దు, కామన్ సివిల్ కోడ్ లాంటి అంశాలు, సర్వోన్నత రాజ్యాంగబద్ధమైన చర్చల ద్వారా, పార్లమెంట్ వేదికపై చట్టబద్ధంగా అమలులోకి వచ్చాయి. వాటిపై ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్నవారు బహిరంగంగా వ్యతిరేకత వ్యక్తపరచడం నియమావళిని తుంచేసినట్లు కాదా?

**"విద్యార్థి వేదికలు విద్యకు విద్వేషాలకు కాదు".**

"విద్యా వేదికలపై దేశ ప్రతిష్ఠను దిగజార్చే వ్యాఖ్యలు అసహన రాజకీయం సంకేతం. భవిష్యత్తు తరం ఆ వేదికలను గౌరవంగా చూసి తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలి. కానీ ఇప్పుడు చూస్తే, నైతికతను పక్కనపెట్టి, రాజకీయ పంథా కోసం ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో జెండా ధ్వని చేస్తున్న పరిస్థితి అధోమానంగా ఉంది. యుటిఎఫ్ నాయకుడు చేసిన వ్యాఖ్యలపై, డీఈవో చర్యలు తీసుకోకపోతే, బీజేపీ కార్యాచరణ చేపట్టక తప్పదు" అంటూ నెల్లూరి కోటేశ్వరరావు హెచ్చరించారు.

# చిమ్మపూడిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...

**అన్నదాన కార్యక్రమం నిర్వహించిన గ్రామస్తులు...**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)

రఘునాధపాలెం మండలంలోని చిమ్మపూడి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహంగా జరిగాయి. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు, అన్నదాన కార్యక్రమం నిర్వహించి సామాజిక సమానత్వ సందేశాన్ని అందరికీ అందించారు. గ్రామంలో ఉత్సవ వాతావరణం నెలకొంది. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించి, ఆయన చిత్రపటానికి దీపారాధన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నెల్లూరి కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి, అంబేద్కర్ జీవితం, ఆయన సామాజిక సంస్కరణల గురించి వివరించారు. "డాక్టర్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగ రూపంలో అమూల్యమైన కానుకను అందించారు. సమాజంలో వివక్ష, అసమానతలను రూపుమాపేందుకు ఆయన చేసిన కృషి అనన్యసామాన్యం. ఆయన ఆశయాలను, సమతా సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యత," అని పేర్కొన్నారు. 75 ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను కొంతమంది సొంతం చేసుకుని, ఆయన సమగ్ర దృష్టిని పరిమితం చేసిందని విమర్శించారు. "అంబేద్కర్ అందరి కోసం పనిచేశారు. ఆయన సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారు. ఆయన ఆలోచనలను విస్మరించడం దురదృష్టకరం," అని ఆయన అన్నారు.



వేడుకల్లో భాగంగా గ్రామంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది ప్రజలు పాల్గొని, అంబేద్కర్ సమతా సిద్ధాంతాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం సామాజిక సామరస్యానికి, ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

చిమ్మపూడి గ్రామ ప్రజలు ఈ వేడుకలను అత్యంత ఉత్సాహంతో స్వాగతించారు. "అంబేద్కర్ జయంతి మాకు స్ఫూర్తిదాయకం. ఆయన ఆశయాలను గుర్తు చేసుకోవడం ద్వారా మేము సమాజంలో సానుకూల మార్పులకు కృషి చేయగలం," అని స్థానిక నివాసి ఒకరు తెలిపారు.అంబేద్కర్ స్ఫూర్తి

ఈ వేడుకలు అంబేద్కర్ జీవితం, ఆయన సమాజ సంస్కరణలు, రాజ్యాంగ నిర్మాణంలో ఆయన చేసిన కృషిని స్మరించుకునే అవకాశంగా నిలిచాయి. చిమ్మపూడిలో జరిగిన ఈ కార్యక్రమం, గ్రామీణ సమాజంలో అంబేద్కర్ ఆశయాలు ఇంకా బలంగా ఉన్నాయని, ఆయన స్ఫూర్తి యువతను, సమాజాన్ని ఉత్తేజపరుస్తోందని నిరూపించింది. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు నున్నా రవి కుమార్, అల్లిక అంజయ్య, విజయ్ రాజ్, గుత్తా వెంకటేశ్వరావు, గుత్తా వంశి, మురళీ కృష్ణ,మోహన రెడ్డి, కాంపాటి వెంకన్న, నారపాటి కోటయ్య,తొడుపునూరి రవీందర్, సుదర్శన్ మిశ్రా,గుండ్ల ముత్తయ్య రుద్రగానీ మాధవ్ నల్లగట్టు ప్రవీణ్ కుమార్ రేఖా సత్యనారాయణ, అంకతీ పాపారావు జ్యోతుల యుగంధర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి..

- అక్రమ నిర్మాణాలకు అనుమితిచ్చిన మున్సిపల్ అధికారులను సస్పెండ్ చేయాలి..
- నాలుగేళ్లుగా ఫిర్యాదులు చేసిన పట్టించుకోని జిల్లా అధికారులు..
- విలేకరుల సమావేశంలో సేవా అధ్యక్ష కార్యదర్శులు కొణిదెన మురళి, బి లక్ష్మారెడ్డి ఆవేదన

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్ )

ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామంలో టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కొనుగోలు చేసిన 55 ఎకరాల భూమిలో కొంత భాగాన్ని కొందరు అక్రమ పద్ధతిలో నకిలీ పహాణి సృష్టించి డబుల్ రిజిస్ట్రేషన్ చేసినవారు, చేయించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు 'స్మాల్ ఎంటిటైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్' (సేవా) అధ్యక్ష, కార్యదర్శులు కొనిదెన మురళి, బి. లక్ష్మారెడ్డి లు ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామ సర్వేనెంబర్ 138 నుండి 145, 159, 160 లలో 55 ఎకరాల భూమిని టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ వారు 1987 సంవత్సరంలో అట్టి భూమిని కొనుగోలు చేసి, ప్లాట్లుగా విభజించి ఉద్యోగులకు ఇవ్వడం కోసం రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. కాగా వీటిలో కొంత భాగాన్ని కొందరు వ్యక్తులు నకిలీ పహాణిలు సృష్టించి ఖమ్మం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ సహకారంతో 2018-19 సంవత్సరంలో అక్రమ పద్ధతిలో డబుల్ రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా డబుల్ రిజిస్ట్రేషన్ చేయడం, దానికి ఖమ్మం కార్పొరేషన్ అధికారులు కూడా అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం పిఎమ్ఎల్ఏ - 2002 చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై విచారణ చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.




గత నాలుగు సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 'భూ భారతి' చట్టం వచ్చిన నేపథ్యంలో ఇప్పటికైనా జిల్లా అధికారులు విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. 1987లో ఇంటి నిర్మాణం కోసం భూమిని కొనుగోలు చేసుకున్న కొందరు చిరుద్యోగులు నేడు ఆ భూమిలో సొంత ఇల్లు నిర్మించుకోలేని పరిస్థితిలో ఉన్నారు. పదవీ విరమణపొంది ఆర్థిక, శారీరక ఇబ్బందుల్లో ఉన్నారని, వారి పరిస్థితిని అర్థం చేసుకొని న్యాయం చేయాలని వారు కోరారు.

# ముగిసిన అంకమ్మ జాతర...





- మూడో రోజు అన్నదానం ప్రారంభించిన సేవెల్లి సంపత్,గోపిశెట్టి నాగేశ్వరావు ...
- అత్యధిక ప్రభలతో గ్రామ పురవీధుల్లో ఊరేగింపు...
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మేక పొట్టేళ్ల బండితో ప్రభ...
- రద్దీగా మారిన గ్రామ పురవీధులు ...

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 /తల్లాడ (అక్షరంన్యూస్)తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న అంకమ్మ,మహాలక్ష్మిమ్మ, మద్దిరావమ్మల జాతర సోమవారంతో ముగిసింది.జాతర ఆఖరి రోజు కావడంతో అనేక ప్రాంతాల నుండి భక్తులు అత్యధికంగా పాల్గొనీ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు,అత్యధిక ప్రభలతో గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.జాతరలో యాదవ సంఘం వారు తయారుచేసిన మేకపోట్టేలతో ప్రభ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది,ఈ ప్రభను దేవాలయ కమిటీ చైర్మన్ మరియు తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ప్రారంభించి భక్తులను ఉత్సాహపరిచారు. అంతేకాకుండా జాతరలో మూడవరోజు మహా అన్నదాన కార్యక్రమం జాతర కమిటీ నిర్వహించింది ఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీ కొమరవెల్లి మల్లన్న స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్,గోపిశెట్టి నాగేశ్వరావు లు దేవాలయ కమిటీ చైర్మన్ మరియు తల్లాడ మాజీ ఎంపీపీదొడ్డ శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. ఈ అన్నదానానికి సుమారు నాలుగు వేల మందికి పైగా పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు..

ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మరియు తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, దేవాలయ కమిటీ సభ్యులు మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,పేరసాని నరసింహారావు,దిరిశాల వెంకటయ్య,గోన వేలాద్రి, నున్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గాలి దుమారానికి ధ్వంసమైన మామిడి తోట ..

- గాలి దుమారానికి మామిడి తోటలు ధ్వంసం
- ఆందోళనలో మామిడి తోటల రైతులు రైతన్నలు..





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 /వైరా (అక్షరంన్యూస్ )

మేడే నాగేశ్వరరావు కౌలు రైతు 30ఎకరాలు మామిడి తోట కౌలు తీసుకున్నారు సుమారు 20 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టాను ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం వర్షానికి మామిడికాయలు రాలిపోవడంతో 15 లక్షల నష్టం వాటిల్లింది. వేలకు వేలు పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో ఈ అకాల వర్షాలకు నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వెంగన్నపేట లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు. ..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 /తల్లాడ (అక్షరంన్యూస్)

వెంగన్నపేట లో అంబేద్కర్ బొమ్మ సెంటర్ నందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన వెంగన్నపేట గ్రామపంచాయతీ సెక్రెటరీ బాణోత్ నవీన్ , అంగన్వాడి టీచర్స్ పులబాల కుమారి, తెనాలి సావిత్రి పాల్గొన్నారు.అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు, అధ్యక్షులు దాసరి రవి , ఎక్కిరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మొక్క నాటి ఘన నివాళి పలుకుతూ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థికవేత్త, న్యాయ కోవిదుడు రాజనీతిజ్ఞుడు, అంటరానితనం వివక్షలపై అలుపెరగని పోరు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న స్మరించుకుంటూ ఎస్ సి,ఎస్ టి, బి సి ప్రజలకి సమానత్వ ఓటింగ్ హక్కును, రాజకీయాలలో ప్రాధాన్యత కొరకు పోరాడారు. స్త్రీ పురుషుల సమానత్వం, మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలి అని పోరాటం చేసారు. అని వారి సేవలను కొనియాడారు. అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఒక్క ఎస్ సి ఎస్ టి బి సి ప్రజలకే పరిమితం కాదని సంపన్న వర్గాల ప్రజలకు దిక్సూచి, భారత ముద్దుబిడ్డ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలియజేస్తూ వారి ఆశయాలను కొనసాగిద్దామని ఈ సందర్భంగా తెలియజేశారు.

. ఈ కార్యక్రమంలో గ్రామ దీపిక దాసరి లక్ష్మీ ,ఆశ కార్యకర్త ప్రేమిల, పాలకుర్తి దాసు, పాలకుర్తి కనకరాజు, నారపోగు సుందర్ రావు, దాసరి సంజారావు, దాసరి రవి, సోంబతిని వెంకటేశ్వర్లు, ఎక్కిరాల వాసు, ఎక్కిరాల కుటుంబరావు, రామారావు, బబ్లూ, సందీప్ ఎక్కిరాల వీరయ్య, కోడూరి చిన్న శ్రీను, కోడూరి చిట్టిబాబు, చందర్ రావు, బూరుగుమ్మల తిరుపతిరావు అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక గ్రామంలో అంబేద్కర్ జయంతి



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 /తల్లాడ (అక్షరంన్యూస్ )

తల్లాడ మండల పినపాక గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఉద్దగిరి మధు ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎక్కిరాల నాగేశ్వరరావు మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం, అట్టడుగు వర్గాల ప్రజల కోసం , జాతి వివక్షత రూపుమాపటం కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి బిఆర్ అంబేద్కర్ అని ,అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్లతో అందరూ విద్య, ఉద్యోగ ,రాజకీయాల్లో అభ్యున్నతి సాధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు తేలపుట చిన్న యేసు, సీనియర్ నాయకులు కాంపాటి జమలయ్య, ఎక్కిరాల బాబు, మోదుగు ఆశీర్వాదం , బీసీ నాయకులు తాళ్ళురి నరసింహ,షేక్ దర్గా సాహెబ్,కృష్ణ కాంత్, కాంపాటి కృష్ణయ్య, తేలపుట కిరణ్, తేలపుట పాండురంగ, తేలపుట్ల పెయింటర్ నాగరాజు, ఎక్కిరాల తిరుపతిరావు, తడికమల్ల ప్రసాద్, చిన్న నానయ్య,వెంకట రావు,దంతేలపల్లి కృష్ణార్జున, నాగరాజు ,తేలపుట మహేష్, రావూరి శీను జంజునూరు జమలయ్య, పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ జయంతి

**పాల్గొన్న జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 /వైరా (అక్షరంన్యూస్ )

పెద్ద మునగాల భారత రాజ్యాంగ రూప శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల సామాజిక ఆర్థిక సాధికారత కోసం జీవితాంతం పరితపించిన మహనీయుడు అంబేద్కర్ ప్రభుత్వాలు మారిన బడుగు బలహీన వర్గాల హక్కులకు ఎలాంటి అవరోధాలు కలగకూడదని ఉద్దేశంతో వారికి ఖచ్చితమైన భరోసాని భవిష్యత్తును ఇచ్చేలా రాజ్యాంగాన్ని రూపొందించిన దాసికుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని వారికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధ్యక్షుడు పిట్టల వెంకటేష్ దేగల కిరణ్ చాట్ల ధర్మోహన్రావు చాట్ల రమేష్ ప్రజల ఐలపోగు తిరపయ్య పల్లె కంటి నరేష్ తడకమల నవీన్ అర్జున్ వెంకన్న కృష్ణ చిలుకూరు తదితరులు పాల్గొన్నారు

## నారాయణపురం గ్రామంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 తల్లాడ /అక్షరంన్యూస్

తల్లాడ పంచాయతీ పరిధిలోని నారాయణపురం ఎస్సీ కాలనీలో అంబేద్కర్ జయంతి వేడుకలను బంక యాకోబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎస్సీ కాలనీ యువకులు గ్రామ పెద్దలు మొదట అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి జై మాదిగ జై జై మాదిగ అంటూ నినాదలు చేస్తూ జయంతి వేడుకలు నిర్వహించారు .ఈ కార్యక్రమం లో బంక యాకోబు, తడికమళ్ళ రాఘవలు, సంఘసాని శ్రీ హరి, ఇంజిపల్లి కిరణ్, తడికమళ్ళ పుల్లయ్య,ఎన్. వంశీ ,టి. సుందరావు,కె. బుచ్చాయా,బి రాముకె . తంబీ %ం%. పవన్, ఏపూరి, ప్రసన్న కుమార్ పాల్గొన్నారు

## గొడవర్తి గౌరమ్మ కి ఘన నివాళులు అర్పించిన టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)

ఖమ్మం: పట్టణం లో నివసిస్తున్న గొడవర్తి గౌరమ్మ గారు ఇటీవల మరణించగా వారి దశ దిన కర్మ లో పాల్గొని ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి మరియు మువ్వా అభిమానులు పాల్గొన్నారు

## రాహుల్ గౌడ్ కి ఆటో యూనియన్ ఘన సన్మానం

ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 14(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పోత్కపల్లి మారుతి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సిరిసెట్టి రాహుల్ గౌడ్ కి ఘన సన్మానం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రాహుల్ గౌడ్ కి శాలువలతో సన్మానం చేసి మారుతి ఆటో యూనియన్ నాయకులు ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ నిత్యం మూడు చక్రాల తో బతుకు తెరువు కోసం కుస్తీ పడుతూ చాలీచాలని కిరాయితో కుటుంబాలను వెల్లదీసుకుంటున్న సందర్భంగా మా బాధలను అర్థం చేసుకొని ప్రతి సభ్యుడికి తన సొంత ఖర్చులతో పోస్ట్ ఆఫీస్ ద్వారా 10 లక్షల ఇన్సూరెన్స్ చేయించి మా జీవితాలకు ఒక భరోసా కలిగించిన రాహుల్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు అదేవిధంగా గ్రామంలో కాకుండా మండలంలో కూడా ఎక్కడ ఎలాంటి ఆపత కలిగిన అన్న రాహుల్ వెంటనే స్పందించి ఆర్థిక సాయం చేసేందుకు ముందు ఉంటాడని రాహుల్ గౌడు కి భగవంతుడు అన్ని విధాల ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సిరి సేటి రాహుల్ గౌడ్ మాట్లాడుతూ బీహార్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కొంతమందికి కుటుంబాలకు భరోసా కలిగించే విధంగా నాకు ఆలోచన రావడం దాన్ని వెంటనే ఆచరణలో పెట్టడం చాలా సంతోషంగా ఉందని చాలా మంది ఏదో రకంగా ఇబ్బంది పడుతున్నారని వారికి ఎప్పటికీ అప్పుడు అండగా ఉంటూ నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన అధ్యక్షుడు బొంకూర్ అవినాష్ జిల్లా ప్రధాన కార్యదర్శి రైతు మనోజ్ మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు అంబాల కొమురయ్య డాక్టర్ రాజన్న రంగు ఆనంద్ గౌడ్ గడ్డం వదలు తోపాటు మహిళలు పాల్గొన్నారు

## భూభారతి చట్టంతో నా జన్మధన్యం..

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)

హైదరాబాద్ :- తెలంగాణ రాష్ట్ర ప్రజల భూములకు పూర్తి భద్రత, భరోసా కల్పించే భూభారతి చట్టాన్ని ప్రజలకు అందించడంతో తన జన్మధన్యమైందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి

పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత ప్రభుత్వ దొరల హయాంలో నాలుగు గోడల మధ్య నలుగురు కలసి రూపొందించిన 2020 రెవెన్యూ చట్టం- ధరణితో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని, రెవెన్యూ వ్యవస్థ కూడా తెల్లవారు ఝామున దొరగారి మదిలో మెదిలిన ఆలోచనలకు అనుగుణంగా పరిగెత్తలేకపోయారు. అందరి గుండెల్లో రైళ్లు పరిగెత్తించే ఈ చట్టాన్ని స్వార్ధప్రయోజనాలకోసం ఉపయోగించుకోవడానికి గ్రామపరిపాలన ాధికారుల వ్యవస్థను కూడా నాడు రద్దు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇతర సహచర మంత్రులు ఎంతో కృషి చేసి రూపొందించిన ఈ చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశపెడితే బి ఆర్ ఎస్ సభ్యులు ఏ విధంగా అపహాస్యం చేశారో, అడ్డుకోవడానికి ప్రయత్నించారో గమనించాలి. అయినా ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నేటితో నిలబెట్టుకున్నాం 2020 రెవెన్యూ చట్టం మూడేళ్లలో మురిగిపోగా, నేటి 2025 భూభారతి చట్టం వందేళ్లు వర్ధిల్లుతుంది. ఈ చట్టాన్ని సమర్ధవంతంగా ప్రజలకు అందించేందుకు గాను 4 జిల్లాల్లోని 4 మండలాలను పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేశాం. ఖమ్మం, మెహబూబ్‌నగర్, ములుగు, కామారెడ్డి జిల్లాలను ఎంపికచేశాం. అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు స్వీకరించి 15 రోజుల్లో పరిష్కరిస్తారు. ఈనెల 17 నుంచి కలెక్టర్లు రాష్ట్రంలో అన్ని మండలాల్లో ఈ చట్టంపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తారు. రాష్ట్రంలో అన్నివర్గాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకొని , భేషిజాలకు పోకుండా అవసరమైన మార్పులు చేసి జూన్2 తేదీనాటికి సమగ్ర చట్టాన్ని ఉపయోగంలోకి తీసుకువస్తాం మే మొదటివారంలో రాష్ట్రంలో మిగిలిన 29 జిల్లాలలో ఒక్కో మండలాన్ని ప్రయోగాత్మకంగా ఎంపిక చేసి సమస్యలను స్వీకరించి భూభారతి చట్టాన్నిపటిష్టపరుస్తాం. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను సవరిస్తాం. దీనికోసం ఎమ్మార్వో స్ధాయిలో అధికారుల బృందం పనిచేస్తుంది చట్టాన్ని ప్రజల కోసం ఇందిరమ్మ ప్రభుత్వం రూపొందించినా దీనిని సమగ్రంగా ప్రజలకు అందించాల్సిన బాధ్యత అధికారులదే. పేద , దళిత, గిరిజనుల పరిస్ధితులను దృష్టిలో పెట్టుకొని వారికి ఎటువంటి అడ్డంకులు లేకుండా భూభారతిని అమలు చేయాలని అధికారులను కోరుతున్నాను.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఏప్రిల్ 14 : ఏఐసీసీ ఆదేశాల మేరకు జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా అంబే ద్కర్ జయంతి సందర్భంగా సోమవారం మండలకేంద్రంలోని ర్యాలీ నిర్వహించారు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలోజిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగజీ, మండల ఇంచార్జ్ లోకుంట్ల ప్రవీణ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్,పాక్స్ డైరెక్టర్ కావటి భాస్కర్ యాదవ్, మార్కెట్ డైరెక్టర్ ఎండి బాష్మియా, బంధ కుమార్, జిల్లా నాయకులు మేకల నరేందర్,, మంద రమేష్, గాదె మహేందర్, తాటికొండ వెంకటేష్ యాదవ్, ఎండీ ఇబ్రహీం, మినుముల వెంకట్ రెడ్డి, బిర్రు మధు, జీడీకంటి రాజకుమార్, చెంచు రమేష్, కడారి రవి, భూక్యా హుసేన్, కొయ్యడ ప్రభాకర్, కడారి చిన్న నాగేష్, అల్లిబిల్లి కృష్ణ, కర్నే అశోక్, భైరవుని శ్రీనివాస్, గడ్డమీద కిరణ్ గౌడ్, ఆరూరి శ్రీను, బెజ్జంకి వెంకట్ రెడ్డి, వడ్లకొండ శివప్రసాద్, బొమ్మెన భరత్, బండి వెంకటేశ్వర్లు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు యూత్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609